# ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : టి రామకృష్ణ | సంపుటి : 01 | సంచిక : 109 ఆదివారం 11-5-2025



## విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669


# ముగిసిన యుద్ధం

- భారత్-పాకిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ... అధికారంగా ప్రకటించిన భారత్
- భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి అమలు
- భూమి, గగనతలం, సముద్ర మార్గాల్లో కాల్పులు, సైనిక చర్యల నిలిపివేత
- ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన అంగీకారం
- మే 12న మరోసారి చర్చలు జరిపే అవకాశం

గత కొన్ని రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలతో వేడెక్కిపోయిన వాతావరణం చల్లబడేలా అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుండటం సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి భూమి, గగనతలం మరియు సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈ మేరకు పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ఈ మధ్యాహ్నం భారత డీజీఎంఓతో ఫోన్‌లో సంభాషించారని, ఈ సంభాషణలోనే ఇరుపక్షాలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన బృందం సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య 'సంపూర్ణ మరియు తక్షణ కాల్పుల విరమణ'కు మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు.



ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే న్యూఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడటం గమనార్హం. అటు, పాక్ నుంచి అందించిన సమాచారం ప్రకారం, ఈ కాల్పుల విరమణ ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు మే 12వ తేదీన మరోసారి చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ఈ చర్చల్లో సరిహద్దుల్లో శాంతిభద్రతల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కాల్పుల విరమణ నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక ముందడుగుగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.
భారత్ - పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరిందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.. ఈ కాల్పులు విరమణ ఒప్పందం నేటి సాయంత్రం అయిదు గంటల నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు.. నేటి మధ్యాహ్నం 3.35 కి పాకిస్థాన్ మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్ మన మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ కు ఫోన్ చేసి కాల్పుల విరమణ ప్రతిపాదన చేశారని తెలిపారు.. దీనిపై ఉన్నతస్థాయి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన అనంతరం విరమణకు

మిగతా 2లో

# అందమైన భామలు.. లేత మెరుపు తీగలు





**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకతో ప్రారంభమయ్యాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఈ 72వ మిస్ వరల్డ్ పోటీలలో 109 మంది పోటీదారులు పాల్గొంటున్నారు. "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే థీమ్ తో సామాజిక కారణాలను హైలైట్ చేస్తూ ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గచ్చిబౌలిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ"తో ప్రారంభమైంది. ఆ తరువాత అద్భుతమైన పేరిని నృత్య ప్రదర్శన జరిగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారతదేశం ఈ ప్రసిద్ధ అందాల పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 71వ మిస్ వరల్డ్ ఎడిషన్ గత సంవత్సరం 2024 ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ పోటీ భారత్ లో తొలిసారిగా 28 సంవత్సరాల క్రితం 1996లో బెంగళూరులో జరిగింది.

**భారీ బందోబస్తు !**

మిస్ వరల్డ్ అందాల పోటీలకు భారీ పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. దాదాపు 5 వేల మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు. గచ్చిబౌలి స్టేడియంలో సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. మల్టీ-ఏజెన్సీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను సమీక్షిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో పోలీసు షార్ప్ షూటర్లు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న

మిగతా 2లో

# హైదరాబాద్‌లో బాణసంచా కాల్చడంపై నిషేధం!



**హైదరాబాద్ :** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాలు హై అలర్ట్ అయ్యాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ పోలీసులు కూడా అలర్ట్ అయ్యారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్-పాక్ మధ్య యుద్ధ పరిస్థితులు సద్దుమణిగే వరకు హైదరాబాద్ నగరంలో

మిగతా 2లో



# ట్రంప్ ఇప్పుడేం చేస్తారు?


- అమెరికా మధ్యవర్తిత్వానికిప్పుకొని కాల్పుల విరమణ
- రాత్రికల్లా ఉల్లంఘించినపాకిస్తాన్ కాల్పుల విరమణపై తొలి ప్రకటనవెలువడింది అమెరికా
- అధ్యక్షుడు ట్రంప్ నుంచేపాక్ ఉల్లంఘనతో సంక్లిష్టంగా మారిన పరిస్థితి ట్రంప్
- తదుపరి చర్యలపై సర్వత్రాఉత్కంఠ

# మారని పాకిస్తాన్ బుద్ధి

- జమ్మూ కాశ్మీర్‌లో పలు చోట్ల డ్రోన్ల దాడులు
- మళ్లీ ఆ ప్రాంతాల్లో బ్లాక్ ఔట్..
- పాకిస్తాన్‌ను నమ్మడం కష్టం.. కాల్పుల విరమణకు అంగీకారం నిజం కాదా..!?

పాకిస్తాన్‌ను చాలా దేశాలు రోగ్ కంట్రీగా భావిస్తాయి. ఆ దేశం మాటలను నమ్మడానికి వెనకడుగు వేస్తాయి. అలా ఎందుకు చేస్తాయో తాజా పరిణామాలను గమనిస్తే అర్థమవుతుంది. కాల్పుల విరమణకు అంగీకరించిన పాకిస్తాన్ కొద్ది గంటల్లోనే తన వక్రబుద్ధిని చూపెట్టుకుంది. సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడుతోంది. బార్డర్లో కాల్పుల ఉల్లంఘనకు పాల్పడుతోంది. శ్రీనగర్‌లో పేలుళ్ల శబ్దం వచ్చినట్టు జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ద్వారా తెలిపారు. పాకిస్తాన్‌లో అటు ప్రభుత్వం, ఇటు సైన్యం సమాన నియంత్రణను

మిగతా 2లో



# కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాకిస్తాన్..



**జమ్ముకశ్మీర్ :** కాల్పుల విరమణకు అంగీకరించిన కొన్ని గంటల్లోనే పాక్ తన వక్రబుద్ధిని చాటు కుంది. తాజాగా జమ్ము కశ్మీర్‌తో పాటు ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో పాక్ డ్రోన్ దాడులకు తెగబడుతోంది. శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ట్వీట్‌లో పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి

మిగతా 2లో

# దొరల పాలన కోసం.. దోపిడీ దారులంతా ఏకమవుతున్రు




**హైదరాబాద్ :** దొరల పాలన కోసం ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు దోపిడీ దారులంతా ఏకమవుతున్నారని.. తస్మాత్ జాగ్రత్త అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దోపిడీదారుల మాటలు నమ్మకండి వారిని

మిగతా 2లో

# ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్

- కర్రెగుట్టల నుంచి కేంద్ర బలగాలు వెనక్కి ఇండోపాక్ ఘర్షణల నేపథ్యంలో
- ఐదువేల మందిని బార్డర్‌కు పంపిన కేంద్రం
- ఇప్పటికే హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ గ్రామాలు భారత్, పాక్ కాల్పుల
- భయం నీడలోకి ఏజెన్సీ పల్లెలు



2లో

# ముగిసిన యుద్ధం

భారత్ కూడా అంగీకరించిందన్నారు.. అంతే కాకుండా భారత్, పాక్ కు చెందిన మిలటరీ జనరల్స్ మధ్య ఈ నెల 12 వ తేదిన చర్చలు జరగనున్నాయని కూడా మిస్రీ ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో చెప్పారు.. . ఈ సాయంత్రం నుంచి భూ, గగన, సముద్ర తలాల నుంచి ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని తెలిపారు.

కాల్పుల విరమణను ధృవీకరిస్తూ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సైతం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశం, పాకిస్తాన్ ఈరోజు కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయడానికి అంగీకరించాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం నిరంతరం దృఢమైన, అచంచలమైన వైఖరిని ఇలాగే కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

ధైర్యమైన నిర్ణయంపాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. చివరకు శాంతికే.. ఈ నేపథ్యంలో శనివారం (మే 10న) సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపుకోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. రోజురోజుకూ బార్డర్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఎక్కువవుతున్నాయి. భారత్ ఆపరేషన్ సిందూర్‌తో బుద్ధి చెప్పినా.. పాక్ వక్రబుద్ధి మాత్రం మారడం లేదు.. ఇండియన్ ఆర్మీ చేస్తున్న మెరుపుదాడులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పాక్.. సరిహద్దుల్లో మళ్లీ దాడులకు తెగబడుతోంది. భారత దళాలు కూడా అదేస్థాయిలో తిప్పికొడుతున్నాయి.. ఈ క్రమంలో భారత్-పాక్ యుద్ధంపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ట్వీట్ చేశారు.

**భారత్-పాక్ యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన..**

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. రోజురోజుకూ బార్డర్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఎక్కువవుతున్నాయి. భారత్ ఆపరేషన్ సిందూర్ తో బుద్ధి చెప్పినా.. పాక్ వక్రబుద్ధి మాత్రం మారడం లేదు.. ఇండియన్ ఆర్మీ చేస్తున్న మెరుపుదాడులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పాక్.. సరిహద్దుల్లో మళ్లీ దాడులకు తెగబడుతోంది.

భారత దళాలు కూడా అదేస్థాయిలో తిప్పికొడుతున్నాయి.. ఈ క్రమంలో భారత్-పాక్ యుద్ధంపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ట్వీట్ చేశారు.

కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. రెండు దేశాలకు మధ్యవర్తిత్వం వహించాం.. తక్షణ సీజ్‌ఫైర్‌కు భారత్, పాక్ అంగీకరించాయి.. ఇరు దేశాలకు అభినందనలు.. అంటూ డొనాల్డ్ ట్రంప్ ట్వీట్‌లో తెలిపారు.

# ట్రంప్ ఇప్పుడేం చేస్తారు?

**వాషింగ్టన్ :** భారత్, పాక్‌లు పూర్తిస్థాయి, తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందు కు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరి కా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. స్వ యంగా అగ్రదేశాధినేత సహా ఆయన యంత్రాం గం రాత్రంతా సంప్రదింపులు జరిపి ఇరుదేశాల ను ఏకతాటిపైకి తెచ్చి కాల్పుల విరమణకు కృషి చేస్తే పాక్ దానికి తూట్లు పొడవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. శనివారంనాడు రాత్రి నియంత్రణ రేఖ వెంట పలు ప్రాంతాల్లో కాల్పులకు తెగబడడంతో పాటు సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లను ప్ర యోగించడం దేనికి సంకేతం అన్న అనుమానా లు రేకెత్తుతున్నాయి. ట్రంప్ మధ్యవర్తిత్వం త ర్వాత కుదిరిన కాల్పుల విరమణ అవగాహనను ఒకవైపు భారత్ గౌరవించి సంయమనం పాటిస్తుంటే పాక్ మాత్రం దానిని లెక్కచేయలేదన్న వాదన వినిపిస్తోంది.

పాక్ వ్యవహారశైలిపై ట్రంప్ ఇప్పుడు ఏ వైఖరి తీసుకుంటారన్నది ఉత్కంఠగా మారింది. అంతకుముందు శనివారం సాయంత్రం ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్‌తో పాటు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా మధ్యవర్తిత్వంతో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి.

యుద్ధ సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలు' అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ట్రంప్ ట్వీట్ చేసిన కొద్ది సేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో కూడా ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్ర మోడీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అమిర్ మునీర్, ఇరుదేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ దోవల్, అసీమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు తెలిపారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు. శాంతి పథాన్ని ఎంచుకోడంలో ప్రధానమంత్రులు నరేంద్ర మోడీ, షరీఫ్‌లు ప్రదర్శించిన విజ్ఞత,వివేకం, రాజనీతిజ్ఞతను తాము అభిందిస్తున్నట్లు రుబియో ఆ ప్రకటనలో పేరొన్నారు.

# ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్

మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్ర భుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌కు తా త్కాలిక బ్రేక్ పడింది. ఇండియా-=పాకిస్థాన్ దే శాల మధ్య నెలకొన్న యుద్ధ ప్రభావం ఆపరేష న్ కగార్‌పై పడింది. తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల నిర్మూలన కోసం పనిచేస్తున్న సిఆర్‌పిఎఫ్ బలగాలను వెనక్కి రావాలని కేంద్రం ఆదేశించింది. దాయాది పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంతో ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనేలా సిఆర్‌పిఎఫ్ కోబ్రా జవాన్లు 24 గంటల్లోగా హెడ్ క్వార్టర్స్‌ను వీడి రావాలని సూచించింది. దీంతో 5 వేల మంది బలగాలు బార్డర్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్‌కు కొంత బ్రేక్ రావడంతో తెలంగాణచత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఏ జెన్సీ గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత 20 రోజులుగా తెలంగాణచత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో తిష్టవేసిన భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం పెద్దఎత్తున కూం బింగ్ చేపట్టాయి.

ఈ కూంబింగ్‌తో కర్రెగుట్టల పరిసర ప్రాంతాల్లోని ఏజెన్సీ గ్రామాల ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు. అయితే ఆపరేషన్ సింధూర్ వల్ల క గార్‌కు బ్రేక్ రావడంతో కొంత ఉపశమనం ల భించిందని భావించినా రెండు దేశాల కాల్పుల విరమణతో మళ్లీ మొదటికి వస్తుందనే భయం వారిని వెంటాడుతున్నది. నాలుగుచోట్ల నుంచి 5 వేల మందికర్రెగుట్టల్లో కూంబింగ్ చేపట్టిన 20వేల మందిలో కేంద్రానికి సంబంధించిన సిఆర్‌పిఎఫ్ బలగాల్లో 5 వేల మందికి ఆపరేషన్ సింధూర్ కోసం రిలీవ్ కావాలని కేంద్రం ఆదేశించింది. వీరంతా ములుగు జిల్లాలోని వెంకటాపురం, అలుబాక, వీరభద్రవరం, పెద్దగుట్ట పరిసరాల్లో గత 20 రోజులుగా కూంబింగ్‌లో పాల్గొంటున్నారు.. వీరిని తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. దీంతో బలగాలు రిపోర్ట్ చేసి ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనేందుకు రెడీ అయ్యాయి. ఆదివారంలోగా భారత్ పాక్ బార్డర్‌కు వెళ్లేందుకు సిద్ధమవగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణతో బలగాల కదలికలపై సస్పెన్స్ నెలకొంది. కేంద్ర బలగాలు రిలీవ్ అయినప్పటికీ ఆపరేషన్ కగార్‌లో చత్తీస్‌గఢ్ వైపు డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్, బస్టర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కొనసాగుతుందని పోలీసులు ప్రకటించారు.'

**మావోల ప్రకటన...** బలగాల వెనక్కితోఆరు నెలల పాటు కాల్పుల విరమణ పాటిస్తామని మావోయిస్టు పార్టీ ప్రకటన చేయడం, మరోవైపు కేంద్ర బలగాలు వెనక్కి పోతుండటంతో కొంత ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ గ్రామాల ప్రజలకు గంటల వ్యవధిలోనే మళ్లీ భయం ఆవరించింది. ఇండియా-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ తో కేంద్ర బలగాలు మళ్లీ వెనక్కి వచ్చి ఆపరేషన్ కగార్‌లో పాల్గొంటాయని అంచనా వేస్తున్నారు. కగార్‌లో భాగంగా చేపడుతున్న కూంబింగ్‌లతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. పెరిగిన లొంగుబాట్లు.. కర్రెగుట్టల్లో గడిచిన 20 రోజులుగా కొనసాగుతున్న కూంబింగ్‌తో లొంగుబాట్లు పెరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఎదుట పదుల సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాట్లు జరుగుతున్నాయి. వీరంతా కూడా తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఏజెన్సీ ప్రాంతాలకు చెందినవారే కావడం గమనార్హం.

# దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకమవుతున్రు

దూరంగా ఉంచి ఇందిరమ్మ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసుకుందామని అన్నారు. 'కెసిఆర్.. నువ్వు నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం, రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా'? అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా ఫామ్‌హౌస్‌లో పడుకొని అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి బిఆర్‌ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పీల్చి పిప్పి చేశారని, ఆ పాలన నుంచి విముక్తి కోసమే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు.

రూ.7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ గానీ, నాగార్జునసాగర్, ఎస్‌ఆర్‌ఎస్‌పి వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదని అన్నారు. వద్దు మొర్రో అని అంతా చెప్పినా వినకుండా రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కాస్త కూలిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి, బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కెసిఆర్ కుటుంబం మాట్లాడుతోందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం..కెసిఆర్‌కు ఇది కనబడడం లేదా ? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అని పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ తాము అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామని అన్నారు.

ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని అన్నారు. పదేళ్ల పాటు పాలించిన కెసిఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి వంటి ఏ పథకాన్ని కూడా తాము ఆపలేదని స్పష్టం చేశారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నామని అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందని అన్నారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ.21,500 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, కెసిఆర్‌కి ఇది కనబడడం లేదా అన్నారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే..

మహిళలని చూడకుండా గత ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టిందని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్‌కర్నూలు జిల్లా, అచ్చంపేటలోని చెంచు కాలనీలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నామని వివరించారు. ఈ పథకం కింద రూ.12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉందని, అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఎంఎల్‌ఎలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం వాతావరణం బాబోయ్..! ఓ వైపు భానుడి భగభగలు.. మరో వైపు వరుణుడి ప్రతాపం..!

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా వింత వాతావరణం ఏర్పడుతున్నది. పలు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య, పశ్చిమ భారతంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. అదే సమయంలో ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో వాయువ్య భారత ంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాబోయే మూడు నుంచి ఐదురోజులు 4 నుంచి 6 డిగ్రీల వరకు పెరగవచ్చని పేర్కొంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఒడిశా మరియు జారండ్‌లలో ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల వరకు పెరుగుతాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆయా ప్రాంతాల్లో పలుచోట్ల వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఆదివారం నుంచి గురువారం వరకు పశ్చిమ బెంగాల్, బిహార్, జారండ్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లో వేడిగాలులుంటాయని పేర్కొంది. వెస్ట్రన్ డిస్ట్రబెన్స్ కారణంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయని తెలిపింది. ఉత్తర పాకిస్తాన్ సమీపంలో తుఫాను చురుగ్గా ఉందని.. దాంతో పాటు ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది.దాంతో ఆది, సోమవారాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోనూ పలుచోట్ల వానలు కురుస్తాయని అంచనా



వేసింది. రాబోయే ఐదు రోజుల్లో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, మణిపూర్, త్రిపురలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. దాంతో వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. అదే సమయంలో దక్షిణ భారతంలోనూ రాబోయే రెండురోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడులోని తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడేందుకు అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. హిమాచల్‌లో వర్షం, హిమపాతం కారణంగా చలి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే కేరళను తాకుతాయని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

# హైదరాబాద్‌లో బాణసంచా కాల్చడంపై నిషేధం!

బాణాసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ భారత్‌లోని ప్రధాన నగరాల లక్ష్యంగా ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే భారత్ సరిహద్దు నగరాల్లో డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులకు పాల్పడిన పాక్.. దేశ రాజధాని ఢిల్లీ సహా దేశంలోని ప్రధాన నగరాలను టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అలర్ట్ అయ్యారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఈ క్రమంలోనే హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్-పాక్ మధ్య యుద్ధ పరిస్థితులు సద్దుమణిగే వరకు హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో నగరంలో బాణాసంచా కాల్చడం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని ఆయన అభిప్రాయ పడ్డారు. బాణాసంచా శబ్దాలు సైతం పేలుళ్ల సంభవించినప్పుడు ఏర్పడే శబ్దాల వలే ఉండటంతో, ఇవి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు దారితీయొచ్చని ఆయన భావించారు. ప్రజల్లో భయాందోళనలు తొలగించడం, శాంతిభద్రతలను కాపాడటం వంటి లక్షాలతోనే సీపీ సీవీ ఆనంద్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

అయితే ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వస్తాయని సీవీ ఆనంద్ తెలిపారు. పాక్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆయన చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఎవరైన ఈ ఆంక్షలను ఉల్లంఘించి బాణసంచా కాల్చినట్టు తెలుస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించినట్టు సమాచారం. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్ట్యా అందరూ ఈ నిషేధాన్ని పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# మారని పాకిస్తాన్ బుద్ధి

కలిగి ఉంటాయి. ఒక్కోసారి పాకిస్తాన్‌లో ప్రభుత్వం కంటే సైన్యానిదే పైచేయి అవుతుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని సైన్యం గౌరవిస్తుందని పూర్తిగా నమ్మడానికి లేదు. ఈ విషయం బాగా తెలిసిన భారత సైన్యం సరిహద్దుల్లో సన్నద్ధంగానే ఉంది. కాల్పుల విరమణ అంటూ పాకిస్తాన్ చేస్తున్న డ్రోన్ దాడిని సమర్థంగానే తిప్పికొడుతోంది. మరి, కాల్పుల విరమణలో పెద్దన్న పాత్ర పోషించిన అమెరికా స్పందన ఎలా ఉంటుందో చూడాలి. పాక్ సైన్యం డ్రోన్లతో దాడికి పాల్పడుతుండగా వైమానిక దళాలు అడ్డుకోవడంతో భారీగా పేలుళ్ల శబ్దం వస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో ఉదంపూర్‌లో మళ్లీ బ్లాకవుట్ ప్రకటించారు. శ్రీనగర్ అంతట పేలుళ్లు వినిపించాయని, కాల్పుల విరమణ ఒప్పందం ఏమైందని జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు.

**కాల్పుల విరమణకు ఒప్పుకుని.. కొన్ని గంటలకే మళ్లీ పాక్ దాడులు**

కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని నాలుగు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్.. భారత్‌పై దాడులకు తెగబడింది. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది.. కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని నాలుగు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్..

భారత్‌పై దాడులకు తెగబడింది. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది. బుద్ధి మార్చుకోని పాకిస్థాన్ కాల్పుల విరమణకు నీళు వదిలేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్ కయ్యానికి కాలు దువ్వుతుంది. అఖ్నూర్, రాజౌరి, ఆర్‌ఎస్ పురా సెక్టార్లలో కాల్పులు మళ్లీ ప్రారంభమైనాయి.

దీంతో జమ్ముకశ్మీర్‌లో బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది. ఉదంపూర్, నౌషెరా, పూంఛ్, సుందర్‌బని, అర్నియా, రాజస్థాన్‌లోనూ.. బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది.

భారత సైనిక పోస్టులే లక్ష్యంగా శనివారం రాత్రి 9 గంటల సమయంలో పాక్ ఉగ్ర మూక కాల్పులకు తెగబడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత్ ఆర్మీ దాడులను తిప్పికొట్టే పనిలో పడ్డాయి. ఉధంపూర్‌లో బ్లాక్‌అవుట్ మధ్య భారత వైమానిక రక్షణ దళాలు పాకిస్తాన్ డ్రోన్‌లను అడ్డగించాయి. దీంతో గగనతనంలో పేలుళ్ల శబ్దాలు మిన్నంటాయి.

# కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాకిస్తాన్..

అంతర్జాతీయ సరిహద్దుతోపాటు నియంత్రణ రేఖ వెంబడి అనేక ప్రాంతాల్లో పాక్ దాడులకు దిగింది. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపుర్, శ్రీనగర్‌లలో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయి. ఈ పాక్ డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలు ఎప్పటికప్పుడు ధ్వంసం చేస్తున్నట్లు తెలుస్తోంది. పోఖ్రాన్‌లో, శ్రీనగర్‌లోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్ సమీపంలో పలు డ్రోన్లను కూల్చివేసినట్లు సమాచారం.

మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పంజాబ్‌లోని పఠాన్‌కోట్, ఫిరోజ్‌పుర్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, బాడ్‌మేర్‌లలో పూర్తిగా విద్యుత్ నిలిపివేశారు. పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని.. భారతదేశం తగిన విధంగా స్పందిస్తోందని విదేశాంగ కార్యదర్శి కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఎల్‌వోసీ దగ్గర పాక్ కాల్పులు జరిపిందని విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. కొన్ని గంటలుగా కాల్పుల విరమణ ఉల్లంఘిస్తోందన్నారు.

డీజీఎంవో మధ్య జరిగిన ఒప్పందం ఉల్లంఘించడం సరికాదు.. తాజా పరిణామాలను ఆర్మీ నిశితంగా గమనిస్తోందని తెలిపారు. సైనికులు కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించకుండా.. పాకిస్తాన్ చర్యలు తీసుకోవాలన్నారు. ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని.. భారత ఆర్మీకి కీలక ఆదేశాలు ఇచ్చామని విక్రమ్ మిస్రీ తెలిపారు.

ఈ క్రమంలోనే.. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ రాత్రి 11 గంటల సమయంలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. "గత కొన్ని రోజులుగా జరుగుతున్న సైనిక చర్యను ఆపడానికి భారతదేశం, పాకిస్తాన్ ల మధ్య ఈ సాయంత్రం ఒక అవగాహన కుదిరింది. ఈ క్రమంలోనే గత కొన్ని గంటలుగా, ఈ అవగాహనను పాకిస్తాన్ ఉల్లంఘిస్తోంది. భారత సైన్యం ఈ సరిహద్దు చొరబాటుకు ప్రతీకారం తీర్చుకుంటోంది.. దానిని భారత్ ధీటుగా ఎదుర్కొంటోంది. ఈ చొరబాటు చాలా ఖండించదగినది.. దీనికి పాకిస్తాన్ బాధ్యత వహిస్తుంది. పాకిస్తాన్ ఈ పరిస్థితిని సరిగ్గా అర్థం చేసుకుని, ఈ చొరబాటును ఆపడానికి వెంటనే తగిన చర్య తీసుకోవాలని మేము విశ్వసిస్తున్నాము." అని మిస్రీ పేర్కొన్నారు.

# అందమైన భామలు.. లేత మెరుపు తీగలు"

మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకతో ప్రారంభమయ్యాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఈ 72వ మిస్ వరల్డ్ పోటీలలో 109 మంది పోటీదారులు పాల్గొంటున్నారు. "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే థీమ్ తో సామాజిక కారణాలను హైలైట్ చేస్తూ ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు.

భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గచ్చిబౌలిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ"తో ప్రారంభమైంది. ఆ తరువాత అద్భుతమైన పెరిని నృత్య ప్రదర్శన జరిగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

భారతదేశం ఈ ప్రసిద్ధ అందాల పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 71వ మిస్ వరల్డ్ ఎడిషన్ గత సంవత్సరం 2024 ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ పోటీ భారత్ లో తొలిసారిగా 28 సంవత్సరాల క్రితం 1996లో బెంగళూరులో జరిగింది.

మిస్ వరల్డ్ అందాల పోటీలకు భారీ పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. దాదాపు 5 వేల మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు.

గచ్చిబౌలి స్టేడియంలో సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. మల్టీ-ఏజెన్సీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను సమీక్షిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో పోలీసు షార్ప్ షూటర్లు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి.

# యువ జవాన్ మురళి నాయక్ తెలుగుజాతి గర్వించే యువకిశోరం.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు




హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మార్చి 10'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా జమ్మూ కశ్మీర్ అమరుడైన యువ జవాన్ మురళీనాయక్ తెలుగుజాతి గర్వించే వీరకిశోరమని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశ రక్షణలో భాగంగా అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి ఐదుగురు ఉగ్ర ముష్కరులను మట్టుబెట్టి మరీ వీరమరణం పొందారని పేర్కొన్నారు. మురళీ నాయక్ తల్లిదండ్రులకు సానుభూతిని వ్యక్తం చేశారు. భారతదేశాన్ని ఉగ్రదాడులతో దొంగదెబ్బ తీస్తున్న ఉగ్రవాదులు, పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలపై విరుచుకుపడుతున్న భారత సైన్యాన్ని అభినందించారు. భారతదేశమంతా ఏకతాటిపై నిలిచి ఈ పోరాటం చేస్తున్న సైన్యానికి, భారత ప్రభుత్వానికి అండగా నిలబడుతున్నదని కూనంనేని అన్నారు. పార్టీలు, ప్రాంతాలు, మతాలకు అతీతంగా దేశభక్తి వెల్లివిరిసి, భిన్నత్వంలో ఏకత్వమనే నానుడిని ప్రజలు నిజం చేస్తున్నారని, ఇది భారతదేశ సమ్మిళితతత్వాన్ని మరోసారి ప్రపంచానికి చాటిందని తెలిపారు.

# కార్పొరేటర్ సాబ్ గోపి చెరువు మే గుర్రపు డెక్క పత్తా కబ్ నికాల్తా...

## ప్రశ్నిస్తున్న రాజీవ్ గృహకల్ప ప్రజలు..



శేరిలింగంపల్లి మే 10 ఈరోజు తెలంగాణ శేరిలింగంపల్లి 106 డివిజన్ కార్పొరేటర్ సాబ్ గోపి చెరువు మే గుర్రపు డెక్క పత్తా కబ్ నికాల్తా అని ప్రశ్నిస్తున్నారు. కానీ నేటి వరకు జిహెచ్ఎంసి అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో కార్పొరేటర్ ఫోన్లో మాట్లాడిన మాటలు బెఖాతరు చేసినట్టు అవుతుంది, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో పాలకులకు కక్షలు కోపాలు పక్కన పెట్టినప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని చెప్పవచ్చు, అందుకే శేర్లింగంపల్లి 106 డివిజన్ బాగుకోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుని ఆకులు తొలగించాలని స్థానిక కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు, ముఖ్యంగా రాజువ్ గృహకల్పకు సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీలకు చెందిన పాపి రెడ్డి కాలనీ ఇన్చార్జీలు ఉండడంతో పాపి రెడ్డి కాలనీ సోయితో ఉందని స్పష్టంగా చెప్పవచ్చు,


# ప్రతిభా పురస్కార్ అవార్డులు అందుకున్న విద్యార్థులు...




గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.మే 10 కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో పీఆర్ టీయూ తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరం ప్రతిభ కనబరిచిన గన్నేరువరం మండల ఎస్ ఎస్ సి తరగతి విద్యార్థిని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చదివిన కవ్వంపల్లి వందన గన్నేరువరం (543), ఆర్. శ్రీజ జడ్.పి.హెచ్.ఎస్ జంగపల్లి (557), ఎస్. చందన మహాత్మ జ్యోతిరావు పూలే (గర్ల్స్ హాస్టల్)(580) గన్నేరువరం లకు సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ మరియు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో గన్నేరువరం మండల ఎం ఇ వో కె.రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని అణచివేయాలి

## హైదరాబాద్ లో సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా




హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 10 మానవాళికి బద్ధ శత్రువైన ఉగ్రవాదం ఏ మతంలో ఉన్నా, ఏ కులంలో ఉన్నా, ఏ ప్రాంతంలో ఉన్నా దానిని సమూలంగా నిర్మూలించాల్సిందేనని సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. ఆడపిల్ల కన్నీరు ఊరికే పోదని, ఆపరేషన్ సిందూర్ భారత సైన్యం పక్కా ప్రణాళికతో పాకిస్తాన్ కేంద్రంగా కరుడుగట్టిన ఉగ్రవాదులు శిక్షణ పొందిన పలు కీలక ఉగ్రవాదుల శిక్షణ కేంద్రాలను విజయవంతంగా ధ్వంసం చేయడం ద్వారా భారత సైనిక శక్తిని ప్రపంచానికి చాటిందని వారు ప్రశంసించారు. పహల్గామ్ ముష్కరులు కాళ్ల పారాణి ఆరక ముందే భార్య ముందు భర్తను చంపడం హేయమైన చర్య అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సరిహద్దుల్లో ప్రాణాలు కొల్పోయిన ఎపికి చెందిన అగ్నివీర్ మురళి నాయక్ వారు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**ఉగ్రవాద శిక్షణ కేంద్రాలే లక్ష్యంగా దాడులు : అజీజ్ పాషా**

భారత్ పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి పాకిస్తాన్ దాడులకు తెగబడడంతో పాటు సుమారు 400 వరకు డ్రోన్లను ప్రయోగించగా, వాటిని భారత సైన్యాలు విజయవంతంగా తిప్పికొట్టడం అభినందనీయమని సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. సాధారణ పౌరులకు ఏలాంటి ప్రాణ నష్టం జరగకూడదనే లక్ష్యంతో భారత సైన్యాలు అర్ధరాత్రి తర్వాత కేవలం ఉగ్రవాదుల శిక్షణ కేంద్రాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని వాటిని విజయవంతంగా పూర్తి చేయడం పట్ల ప్రపంచ దేశాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. కసబ్ లాంటి ఉగ్రవాదులు శిక్షణ పొందిన లష్కరే తైబా, జైషే మహ్మద్, ఇజుబుల్ ముజాయుద్దీన్ అనే ప్రధానమైన ఉగ్రవాద శిక్షణ కేంద్రాలను పాకిస్తాన్ చొచ్చుకుని వెళ్లి భారత సైన్యం పూర్తిగా ధ్వసం చేయడం మన దేశ సైనిక శక్తి పాటవానికి నిదర్శమన్నారు. పాక్తిస్తాన్ మాత్రం జమ్ములోని చర్చిలు, గురుద్వారాలు, ఆలయాలపై దాడులు చేసి మత కల్లోలాలను సృష్టించడం ద్వారా అంతర్గత భద్రతను దెబ్బతీయాలనే కుట్ర చేస్తుండగా భారత పౌరులందరూ ఐక్యంగా ఉన్నామని సైన్యానికి బాసటగా నిలవడం ద్వారా పాక్తిస్తాన్ కుట్రలను తిప్పికొట్టారన్నారు. పాకిస్తాన్ అంతర్జాతీయ విమానాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడేందుకు యత్నించడం సిగ్గుచేటన్నారు. పాకిస్తాన్ చర్యలను ప్రపంచ దేశాలు నిశ్చితంగా గమనిస్తున్నాయని, కేవలం టర్కీ తప్ప అన్ని దేశాలు భారత్ మద్దతుగా నిలిచాయని ఆయన తెలిపారు. పేర్కొన్నారు.

**ఉగ్రవాదులను మట్టు పెట్టాల్సిందే : నారాయణ**

ఉగ్రవాదులు ఏ మూలన ఉన్నా మట్టు పెట్టాల్సిందేనని, ఇందుకు వేరే అలోచనే అవసరంలేదని డాక్టర్ కె.నారాయణ స్పష్టం చేశారు. ఇందుకు భారత సైన్యం అదే దిశగా చర్యలు తీసుకుంటుందని అభినందించారు. ఉగ్రవాదుల క్యాంపులపై దాడి క్రమంలో పాకిస్తాన్ సామాన్య జనాలకు ఇబ్బందులు కలిగించ వద్దని మాత్రమే తాను మాట్లాడానని, తన వ్యాఖ్యలు వక్రీకరించారని, ఇది సరైంది కాదన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో దౌత్యపరంగా ప్రపంచ దేశాలతోమరింత మెరుగైన సంబంధాలను ఏర్పాటు చేసుకుని వాటిని ఏకం చేయాల్సిన అవసరముందన్నారు. తద్వారా అంతర్జాతీయ ఉగ్రవాది అయిన మాసుద్ అజర్ భారత్ రప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ చైనా మద్దతు ఇస్తుందనేది అపోహ మాత్రమేనని, ఇందుకు సంబంధించి చైనా అధికారికంగా సైతం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు ఆయన చేశారు.

**కులగణన పూర్తి చేసేందకు కాలపరిమితిని నిర్ధేశించాలి**

కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణనను సిపిఐ పూర్తిగా స్వాగతిస్తుందని, అయితే ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఖచ్చితమైన కాలపరిమితిని నిర్ణయించాలని డాక్టర్ నారాయణ కోరారు. తద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి కుల గణన ప్రక్రియను పూర్తి చేసి చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించి వారు పోటీ చేసేందుకు అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించాలని నారాయణ డిమాండ్ చేశారు.

**అందాల పోటీలా సిగ్గుచేటు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని డాక్టర్ కె.నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను అడ్డంపెట్టుకుని వ్యాపారం చేస్తారా, ఇది హీనాతి హీనమైందని పేర్కొన్నారు. మహిళలను పూజించే ఈ దేశంలో మహిళల అంగాంగ ప్రదర్శనతో నిర్వహించే ఈ పోటీల ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఏమి సందేశం ఇవ్వాలకుంటుందని నిలదీశారు. ఈ చర్య దేశ రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపట్టిపోయాయనడానికి నిదర్శనమన్నారు. యుద్ధ కథనరంగంలో దూసుకుపోతున్న కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మనకు ఆదర్శమన్నారు. కార్పొరేట్ సంస్థలకు అమ్ముడుపోయే ప్రపంచ సుందరి పోటీలు మనకు ఎందుకని, వీరు ఎవరికి ఆదర్శమని, ప్రపంచ సుందరీమణులను పర్యాటక ప్రదేశాల్లో ఊరేగించినంత మాత్రాన ఈ రంగం అభివృద్ధి చెందుతుందా అని నారాయణ ప్రశ్నించారు. పర్యాటక ప్రాంతాలకు రవాణా సౌకర్యం, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా వివిధ ప్రాంతాలకు పర్యాటకులు వచ్చేందుకు వీలు కలుగుతుందని సూచించారు. ఎండల తీవ్రతతో 500లకు పైగా గుడిసెలు తగలబడి నిలువ నీడలేక, తాగేందుకు మంచి నీరు కూడా లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారిని ఆదుకునేందుకు పైసా ఖర్చు చేయని ప్రభుత్వం అందాల పోటీలకు మాత్రం కోట్లాది రూపాయాలను ఖర్చు చేయడం సిగ్గుచేటన్నారు. ఇందు కోమమేనా ప్రభుత్వం లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టింది, పేదలకు ఆదుకోవడానికి కాదా నిలదీశారు.

# చేవెళ్లే బి కే ఎం యు సెమినార్

చేవెళ్ల. ఈరోజు తెలంగాణ. మార్చి 10 రాజకీయ ప్రయోజనాల కోసమే కులా మతాలను పెంచి పోషిస్తున్నారు బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య త విద్వేషాలను రెచ్చగొడుతున్న మతోన్మాదులారా ఖబర్దార్ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యకులం సామాజికం మతం వ్యక్తిగతం మతసామరస్యం పౌరుల బాధ్యత అనే అంశంపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా బికేఎంయు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెమినార్ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అధికారిక లెక్కల ప్రకారం 3000 కులాలు ఉన్నాయి

25 000 ఉప కులాలు ఉన్నాయని 8 మతాలు ఉన్నాయని అందులో నూటికి ఎనభై శాతం మంది హిందూ మతం విశ్వసిస్తున్నారని తెలిపారు కులాలు మతాలు రాజకీయ ప్రయోజనాల కోసం అధికార దాహం కోసం పుట్టినవి అని అన్నారు ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య లు మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం కులమతాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని వారు మండిపడ్డారు ఇలాంటి దగులు బాజీ రాజకీయాలు చెయ్యడం అనేది సరైనది కాదు అని దుయ్యబట్టారు భారతదేశ సమాజంలో పుట్టిన ప్రజలకు వృత్తులను బట్టి మనుధర్మ శాస్త్రం ప్రకారం నాలుగు వర్ణాలుగా విభజించి బ్రాహ్మణులు తలలో నుంచి పుట్టారని వైశ్యులు భుజాల నుంచి పుట్టారని క్షత్రియులు తొడల నుంచి పుట్టారని శూద్రులు పాదాల నుంచి పుట్టారని తలా తోక లేని రాతలు రాసి భారత ప్రజలపై వృద్ధారని ఎవరైనా తల్లి కడుపులోనుంచి పుడతారు కానీ ఇలా మనిషి అవయవాలనుంచి పుట్టారని అది గుర్తుతెరగాలని వారు తెలియజేశారు వర్ణాల నుంచి వృత్తులను బట్టి కులాలను అంటగట్టారని వృత్తులన్నీ పొయ్యాయి అన్నికులాలవారు అన్యవృత్తులను చేస్తున్నారు అయిన కులాలు పోలేదు ఈ కుల పీడన ప్రజలను పట్టిపీడిస్తున్న పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కులం మతం సమస్యలతో ప్రజలు అభివృద్ధికి



నోచుకోలేకపోతున్నారని చదువు కావచ్చు సామాజిక గౌరవంగా వచ్చు ఆర్థిక అభివృద్ధి కావచ్చు దేనిలో కూడా పేద ప్రజలను అభివృద్ధి వైపు పాలక ప్రభుత్వాలు నడిపిస్తలేవని వారు ఆరోపించారు నేటికీ గ్రామాలలో గుల్లోకిరానియని పరిస్థితులు కూడా ఉన్నాయి దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతుంటే మనకు రాజ్యాంగమలై 75 సంవత్సరాలు అవుతుంటే నేటికీ కులవివక్ష అంటరానితనం గ్రామాలలో రాజమేలుతున్న పరిస్థితులున్నా అంటే దీనికి కారణం పాలక ప్రభుత్వాలు అనిఅన్నారు మతం మత విశ్వాసం వ్యక్తిగతమని ఎవరి మతాలు వారి సాంప్రదాయాల ప్రకారం పాటించుకోవచ్చని భారత రాజ్యాంగమే చెబుతుందని కానీ మతాల మధ్యలో చిచ్చులు పెట్టి మతపరమైన దాడులు జరుగుతున్నాయని దానికి కారణం మతవిద్వేషాలని రెచ్చగొట్టే రాజకీయ నాయకులు అని ఇలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది కానీ చట్టంలో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని బయట దర్జాగా తిరుగుతున్నారని మండిపడ్డారు ఇకనైనా యావత్ ప్రజానికం మతసామరస్యాన్ని పాటించి అందరూ కలిసిమెలిసి ఉండాల్సిందిగా వారు ప్రజానీకానికి పిలుపునిచ్చారు కుల పరమైన మతపరమైన ఎలాంటి సంఘటనైన

ప్రతిఘుడించి ఎదుర్కొని ప్రజలకు అండగా ఉండి పోరాడుతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది సిపిఐ ప్రజాసంఘాలేనని వారు అన్నారు ఇకనైనా పాలక ప్రభుత్వాలు పేద ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ఆర్థిక అసమానతల పోగొట్టే విధంగా పథకాలను పేదలకు అందే విధంగా కూడు గూడు విద్య వైద్యంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని వారు పాలక ప్రభుత్వాల డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే రామస్వామి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రభు లింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మహిళా సమైక్య జిల్లా కార్యనిర్వాక అధ్యక్షురాలు వడ్ల మంజుల ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి మక్బూల్ సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి కే శ్రీనివాస్ సుదీర్ నక్క జంగయ్య భాగాల నరసింహ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వరూప యశోద రాములు తదితరులు పాల్గొన్నారు

# శిల్పా వ్యాలీ, మాధవ హిల్స్ 2 కాలనీవాసులకు అండగా ఉంటా..శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు

## మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా.. కార్పొరేటర్ గారు

శేరిలింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 10 శేరిలింగంపల్లి డివిజన్ లోగల మాధవ హిల్స్ 2, శిల్పా వ్యాలీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు నల్లగండ్ల లోని వెర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ కార్పొరేటర్ గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గారిని శాలువతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి నూతనంగా ప్రెసిడెంట్ లుగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు, ఐమాస్ లైట్స్ తదితర డిమాండ్ లను సానుకూలంగా స్పందిస్తూ సాయిశక్తుల కృషి చేస్తానని అన్నారు. పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఫోన్ లో ఆదేశించారు. అనంతరం మాధవ హిల్స్, శిల్పా వ్యాలీ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మాధవ హిల్స్-2 ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,



జనరల్ సెక్రటరీ గోపిచంద్, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, మెంబర్స్ సంతోష్, రామచంద్రారెడ్డి, వెంకట్, శిల్పావ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివాపొడిశెట్టి, జాయింట్ సెక్రటరీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు స్థానం

**పాలమూరు జిల్లా అన్నదాతకు సాగునీరు అందించేది ఎప్పుడో....?**

**బి ఆర్ ఎస్ పాలనలో పూర్తి ఎందుకు చేయలేదు...?**

**సాగునీటికి నోచుకోలేని అన్నదాతల గోసలు .. కెసిఆర్ కు తగిలింది**





**రంగారెడ్డి మే 10 ఈరోజు తెలంగాణ. ప్రతినిధి ఆర్కే** తెలంగాణ, భారతదేశంఅక్షాంశ,రేఖాంశాలుఆవశ్యకతనీటిపారుదల, విద్యుత్, రవాణాస్థితి పూర్తయి ప్రారంభించబడింది,( పారంభించబడింది, నిర్మాణం ప్రారంభం2015ప్రారంభ తేదీ2023 సెప్టెంబరు 16నిర్మాణ వ్యయం 35,000 కోట్లునిర్వాహకులుతెలంగాణ నీటిపారుదల శాఖ ఆనకట్ట - స్రావణ మార్గాలునిర్మించిన జలవనరులుప్రాజెక్టు వివరాలుహైదరాబాదు నగరానికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరు, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, వికారాబాదు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో తాగునీరు, సాగునీరు అందించే లక్ష్యాలతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నాగర్‌కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం లోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుండి నీటిని తోడి, రంగారెడ్డి జిల్లా, కొందుర్గ్ మండలం, లక్ష్మీదేవిపల్లి వరకూ పంపిస్తారు. వర్షాకాలంలో 60 రోజుల పాటు వరద ఉండే రోజుల్లో రోజుకు 1.5 టి.ఎమ్‌సి చొప్పున మొత్తం 90 టిఎమ్‌సి నీటిని ఎత్తిపోయాలనేది ప్రాజెక్టు లక్ష్యం.సముద్ర మట్టం నుండి 269.735 మీ. ఎత్తున ఉన్న శ్రీశైలం జలాశయం నుండి 5 అంచెల్లో ఎత్తిపోసి 670 మీ. ఎత్తున ఉన్న లక్ష్మీదేవిపల్లి జలాశయానికి నీటిని చేరుస్తారు. ప్రాజెక్టులో భాగంగా మొత్తం 5 లిఫ్టులు, 6 జలాశయాలూ నిర్మిస్తారు.

రూ. 35,200 కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టుకు 2015 జూన్ 10 న తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మిస్తారు. మొదటి దశలో - మొత్తం నీటిని తరలించడానికి పంపుహౌసులు, జలాశయాలు, పైపులైన్లు, కాలువలు, సొరంగాలు నిర్మించి, తాగునీటి అవసరాలూ, పారిశ్రామిక అవసరాలూ తీర్చేందుకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తారు. రెండవదశలో సాగునీటిని అందించేందుకు అవసరమైన కాలువలు ఇతర సదుపాయాలను నిర్మిస్తారు.

**పర్యావరణ అనుమతులు...**

ఈ పథకానికి సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం చాలాకాలంపాటు ప్రయత్నాలు చేసింది. ఈఏసీ సభ్యులు రకరకాల సందేహాల కారణంగా అనుమతుల్ని వాయిదా వేస్తూ వచ్చారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులను తిరస్కరించిన ఈఏసీ, ప్రాజెక్టు ప్రతిపాదనలను పక్కన పెట్టింది. అప్పుడు ఈఏసీ కోరిన విధంగా సమగ్రంగా ప్రాజెక్టు వివరాలను సమర్పించడంతోపాటు ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను తెలియపరుస్తూ, పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

2023, జూన్ 27న నిర్వహించిన ఈఏసీ 48వ సమావేశంలోనే పాలమూరు ప్రాజెక్టు ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. అయినప్పటికీ ఈఏసీ సభ్యులు పలు అంశాలపై పూర్తి వివరాలను ఇవ్వాలని కోరుతూ అనుమతుల మంజూరును పెండింగ్‌లో పెట్టారు. 2023, జూన్ 24న నిర్వహించిన 49వ ఈఏసీలో మరోసారి ప్రభుత్వం తరఫున తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ వాదనలు వినిపించడంతోపాటు పర్యావరణ ప్రభావానికి సంబంధించిన నివేదికలను ఈఏసీకి అందజేశారు. అందులో రెండో దశ అనుమతులు తీసుకోకుండా పనులు చేయడం వల్ల పర్యావరణానికి 153.69 కోట్ల రూపాయలు నష్టం జరిగినట్లు, అందుకు నష్ట నివారణ ప్రణాళికతోపాటు సహజ వనరుల పెంపుదల ప్రణాళికల వివరాలును ప్రభుత్వం తెలిపింది. ఆ నివేదికతో ఏకీభవించిన ఈఏసీ, 153.70 కోట్ల రూపాయల బ్యాంకు గ్యారెంటీని జమచేయడంతోపాటు రూ.106 కోట్ల మేర పెనాల్టీని కట్టాలని షరతులు విధిస్తూ, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్రానికి సిఫారసు చేసినట్టు 2023, ఆగస్టు 10న విడుదల చేసిన 49వ ఈఏసీ మినట్స్ లో వెల్లడించింది.

**డ్రైరన్**

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా 2023 సెప్టెంబరు 3న నార్లాపూర్ పంప్ హౌస్ వద్ద చేపట్టిన మొదటి పంపు డ్రైరన్ విజయవంతమైంది. తొమ్మిది మోటర్లలో మొదటి మోటర్ డ్రైరన్‌ను ఇంజినీర్లు సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇరిగేషన్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, ఈఎన్‌సీ మురళీధర్ రావు దగ్గరుండి పర్యవేక్షించారు.మరికొద్దిరోజుల్లో ఒక పంపు ద్వారా నీళ్లను ఎత్తిపోసే ప్రక్రియ ప్రారంభించి, నిబంధనల ప్రకారం ముందుగా నార్లాపూర్ రిజర్వాయర్‌ను నింపుతారు.

**ప్రారంభం**

2023 సెప్టెంబరు 16న నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ కంప్యూటర్ ద్వారా స్విచ్ ఆన్ చేసి, జలాల ఎత్తిపోతలను ప్రారంభించాడు. నార్లాపూర్ రిజర్వాయర్ డెలివరీ సిస్టర్న్ నుంచి అంజనగిరి రిజర్వాయర్‌లోకి వదిలిన కృష్ణమ్మ జలాలకు కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పర్యాటక సాంస్కృతిక శాఖామంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు కె.కేశవరావు, పి.రాములు, మన్నె శ్రీనివాస్ రెడ్డి, జి. రంజిత్ రెడ్డి, బీబీ పాటిల్ లతోపాటు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ల ఛైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**జలాశయాలు, వాటి సామర్థ్యాల**

గుట్టలను కలుపుతూ మట్టి కట్టలతో నాడు కాకతీయులు చెరువులను నిర్మించినట్లుగా తెలంగాణ ప్రభుత్వం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ జలాశయాలను నిర్మించింది. ఆయా జలాశమాలకు స్థానికంగా గుట్టలపై కొలువైన దేవుళ్ల పేర్లు పెట్టబడ్డాయి.

# మే 12 నుండి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవం ప్రారంభం

**ఈ తరానికి ఓంకార్ రాజకీయ విలువలు తెలిసేలా కార్యక్రమాలు**

**యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్**




**మియాపూర్. ఈరోజు తెలంగాణ. మే 10** వీర తెలశాసనసభ్యులు సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు, యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలు 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నామని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని తెలియజేస్తూ..మియాపూర్ స్టాలిన్ నగర్ లోని యంసిపిఐ(యు) కార్యాలయం నుండి ప్రెస్ నోట్ రిలీజ్ చేసి వనం సుధాకర్ మాట్లాడుతూ.. 1926 మే 12న నేటి సూర్యాపేట జిల్లా ఏపూరిలో మద్ది కాయల రామయ్య అనంత లక్ష్మి లకు కామ్రేడ్ ఓంకార్ జన్మించారని అన్నారు.భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రపంచం గర్వించదగ్గ జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 15 సంవత్సరాల వయసులో తుపాకీ చేతపట్టి నిజాం నవాబులకు,భూస్వాములకు, జాగిర్దారులకు,దేశముకులకు వ్యతిరేకంగా పోరాడినారని అన్నారు. ఓంకార్ గారి విరోచిత పోరాటానికి నాటి నిజాం ప్రభుత్వం తలకు వెల కట్టిన మొక్కవోని ధైర్యంతో బానిసత్వాన్ని బద్దలుగొట్టే విధంగా పోరాటం నిర్వహించారని అన్నారు. ఇటు నిజాం రజాకార్ పోలీసులతో అటు యూనియన్ సైన్యంతో నల్లగొండ వరంగల్ ఖమ్మం మరియు ఆదివాసి ప్రాంతాలలో అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 1972 నుండి 1994 వరకు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుండి ఐదు సార్లు శాసనసభ్యునిగా రాష్ట్ర ప్రజల సమస్యలపై చట్టసభలలో నిస్వార్థ నాయకునిగా ప్రజాగణం వినిపించారని ఆయనను ప్రజలు అసెంబ్లీ టైగర్ గా అభివర్ణించారని గుర్తు చేశారు.రాజీలేని తత్వం, నమ్మిన సిద్ధాంత ఇటు దాటని రాజకీయ సైతాంతిక కమ్యూనిస్టు యోధునిగా పేరుగాంచారు. ఆయనపై అర డజనుకు పైన హత్య ప్రయత్నాలు జరిగి చావు నుండి అనేకసార్లు బయటపడి మృత్యుంజయుడుగా పిలవబడ్డాడు.1984లో సిపిఐ(ఎం) రాజకీయ పందాలు వ్యతిరేకించి అదే సంవత్సరం ఫిబ్రవరిలో యంసిపి,జూలై లో దేశవ్యాప్త నిర్మాణంగా యంసిపిఐ పార్టీని ఏర్పాటు చేసి వర్గ సామాజిక జమిలి ఉద్యమాలను బలోపేతానికి కృషి చేశారు. వామపక్ష కమ్యూనిస్టుల ఐక్యత కోసం యంసిపిఐ(యు) ను దేశవ్యాప్తంగా బలోపిత వామపక్ష శక్తి పార్టీగా నడిపినారు.ఇటు వామపక్ష కమ్యూనిస్టుల ఐక్యపరుస్తూనే సామాజిక శక్తులను కూడా సమీకరించి రాష్ట్ర రాజకీయ చరిత్రలో గొప్ప నాయకునిగా కామ్రేడ్ ఓంకార్ గారు వెలిశారు. ఐదు సార్లు శాసనసభ్యులు ఉన్న స్వార్థం ఎరుగని నిస్వార్థ రాజకీయ విలువలను రాష్ట్ర రాజకీయ చరిత్రలో నిలిపినారు. కుల,మత ప్రాంతీయ అసమానతులేని నవ సమాజ నిర్మాణం కోసం సోషలిస్టు గమ్యం కోసం కామ్రేడ్ ఓంకార్ గారు చేసిన కృషి ఎంతో అమోఘమైనదని అన్నారు. ఆయన రాజకీయ సైతాంతిక వ్యక్తిగత అనేక అంశాలు ఈనాటి తరానికి, అన్ని వర్గాల ప్రజలకు మరింత తెలియని, ప్రస్తుత అవినీతి అవకాశవాద రాజకీయ విధానాలను మరింత ఎండగాడుతూ రాజకీయ విలువలను కాపాడుట కోసం ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగంగా అమర జీవి,కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవం ఈ నెల 12 న వరంగల్ జిల్లా మచ్చపూర్ లోని కామ్రేడ్ ఓంకార్ గారి 125 ల భారీ స్మారక స్తూపం వద్ద ప్రారంభం అవుతుందని తదనంతరం సంవత్సరకాలం రాష్ట్రవ్యాప్తంగా అనేక రూపాల కార్యక్రమాలను పార్టీ నిర్వహించడానికి నిర్ణయం చేసిందని తెలియజేశారు. మే 12న ఓంకార్ గారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా ఏపూరిలో కాగడ జ్యోతితో ప్రారంభమై, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు మచ్చాపూర్ వద్ద భారీ ప్రారంభ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వామపక్ష కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులతో పాటు కవులు కళాకారులు మేధావులు ప్రజాతంత్ర వాదులు హాజరవుతున్నారని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వార్ దెబ్బకు మరింత కుదేలు.. ఆర్థిక సంక్షోభంలో పాకిస్తాన్.. గట్టెక్కేదెలా..?

ముప్పేట దాడితో పాకిస్తాన్‌కు ఊపిరాడనంత పనైంది. ఇప్పుడు యుద్ధం ఆగింది. కానీ, కొన్నాళ్ల పాటు ఓవైపు భారత్ వాయుసేన భీకరంగా విరుచుకుపడింది. మరోవైపు బెలూచిస్తాన్.. బెంబేలెత్తించింది. దీంతో.. ఇప్పటికే ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ పాతాళంలోకి కూరుకుపోతోంది. ఇప్పుడు మరో కొత్త సమస్య.. ఆ దేశాన్ని ఇబ్బంది పెడుతోంది. %ముప్పేట దాడితో పాకిస్తాన్‌కు ఊపిరాడనంత పనైంది. ఇప్పుడు యుద్ధం ఆగింది. కానీ, కొన్నాళ్ల పాటు ఓవైపు భారత్ వాయుసేన భీకరంగా విరుచుకుపడింది. మరోవైపు బెలూచిస్తాన్.. బెంబేలెత్తించింది. దీంతో.. ఇప్పటికే ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ పాతాళంలోకి కూరుకుపోతోంది. ఇప్పుడు మరో కొత్త సమస్య.. ఆ దేశాన్ని ఇబ్బంది పెడుతోంది.

ఉగ్రవాద శిబిరాలే టార్గెట్‌గా భారత త్రివిధదళాలు జరుపుతున్న దాడులు.. పాకిస్థాన్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే అప్పుల దేశంగా మారిపోయిన పాకిస్థాన్‌ను.. ఇప్పుడు చమురు సంక్షోభం వెంటాడుతోంది. చమురు నిల్వలు దాదాపు అడుగంటిపోవడంతో.. ఏం చేయాలో పాలుపోవడం లేదట. దీంతో, రాజధాని ఇస్లామాబాద్‌లో పెట్రోల్ బంకులను క్లోజ్ చేసేసింది. రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వులు జారీ చేసింది.

యుద్ధవాతావరణంతోనే పాకిస్థాన్‌లో ఈ పరిస్థితి తలెత్తినట్టు తెలుస్తోంది.పాక్ క్యాపిటల్ ఇస్లామాబాద్‌లో పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు తెలియకపోయినా.. భారత్‌తో పెట్టుకున్నందుకే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. భారత వైమానిక దాడులతో ఇప్పటికే ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు.. ఇది మరో పెద్ద కష్టంగా కనిపిస్తోంది. ప్రధాన ఎయిర్‌బేస్‌లపై ఇండియన్ ఆర్మీ దాడులు చేయడంతో తప్పని పరిస్థితుల్లోనే.. పాక్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే, ఇది ఇస్లామాబాద్‌కే పరిమితమైతే ఓకే.. ఒక వేళ దేశ వ్యాప్తంగా ఇదే నిర్ణయం అమలు చేస్తే ఎలాగన్న భయం పాకిస్తానీలను వెంటాడుతోంది.భారత సైన్యం జరిపిన దాడులతో.. పాక్ స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు సాయం చేయాలని కోరుతూ.. పలు దేశాలను



పాకిస్థాన్ ఆర్థిక సాయం కోరుతోంది. భారత్ ఆకస్మిక దాడులతో భారీ నష్టాలు వచ్చాయని, ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమైందని ఏకరువు పెడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో.. పాకిస్థాన్ వాణిజ్య కేంద్రంగా ఉన్న కరాచీ పోర్టుపై భారత నావికా దళం భీకర దాడి చేసింది. అరబ్ దేశాల నుంచి చమురును దిగుమతి చేసుకునేందుకు పాకిస్తాన్‌కు ఆ పోర్టే కీలక ఆధారం. అయితే, ఆ పోర్టుపైనే ఇండియన్ ఆర్మీ దాడి చేయడంతో%ూ% పాక్‌లో చమురు సంక్షోభం తలెత్తినట్టుగా తెలుస్తోంది.ఆర్థికంగా దివాళా తీసిన పాక్‌కు.. ఇప్పుడు ఐఎంఎఫ్ తీసుకున్న నిర్ణయం పెద్ద ఉపశమనాన్నే ఇచ్చిందని చెప్పొచ్చు. భారత్-పాక్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ%ూ%100కోట్ల డాలర్ల రుణం తక్షణం ఆ దేశానికి ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐఎంఎఫ్ ముందుకొచ్చింది. 100కోట్ల డాలర్లు అంటే మన కరెన్సీలో 8వేల 540కోట్లు. అదే పాకిస్థాన్ కరెన్సీలో 28వేల కోట్లు. ఇప్పటికే భారత్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులకు దిగుతున్న పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నిధులు భారీగా కలిసొచ్చే అవకాశం ఉంది. అసలే ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉన్న పాక్‌కు %×వీఖీ% ఫండ్స్ బిగ్ రిలీఫ్ ఇవ్వనున్నాయి.సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్.. ఐఎంఎఫ్ ఇచ్చే నిధుల్ని కూడా భారత్‌పై ఉగ్రవాదుల్ని ఉసిగొల్పేందుకు, అమాయకుల్ని చంపేందుకే వాడుతుందని.. దేశవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. టర్కీ, చైనా నుంచి డ్రోన్లు, ఇతర ఆయుధాలు కొనుగోలు చేసి.. తమపై దాడి చేసేందుకే ఈ నిధులను పాక్ వినియోగిస్తుందని భారత్.. ఐఎంఎఫ్ బోర్డ్ మీటింగ్‌లోనే ఎండగట్టింది. దీనిపై ఐఎంఎఫ్‌లో శుక్రవారం జరిగిన ఓటింగ్‌కు దూరంగా ఉండి నిరసన తెలిపింది భారత్. పాకిస్తాన్‌కు నిధులు ఇవ్వాలనే %×వీఖీ% నిర్ణయాన్ని జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తప్పుబట్టారు. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐఎంఫ్ నుంచి వచ్చే డబ్బును ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే ఆర్థికంగా అతలాకుతలమవుతున్న పాక్‌కు.. ఐఎంఎఫ్ ఇచ్చే ఈ నిధులు హెల్పవుతాయా? అవి సరైన మార్గంలోనే ఉపయోగించబడతాయా? దీనివల్ల ఇండియాకు నష్టం జరుగుతుందా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# దోస్త్ కాదు దుష్మన్. భారత్‌పై విషం కక్కిన తుర్కియే, డ్రాగన్.. పాక్‌తో టర్కీ, చైనా మధ్య పొత్తేంటి?



పాక్‌కి టర్కీకి లింకేంటి? పాక్-చైనా మధ్య పొత్తేంటి? మనపై ద్వేషమా..పాక్‌పై ప్రేమా? మిత్రులు, శత్రువుల లెక్కలు ఎలా వేస్తారు? కూడికలు తీసివేతలతోనే నిర్ణయిస్తారా? ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్‌లో లాభనష్టాల బేరీజుతోనే దోస్త్ అండ్ దుష్మన్ డిసైడవుతారా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు మిగిలే ఉన్నాయి.మనం ఆపరేషన్ దోస్త్ అంటూ ఆపన్న హస్తం అందిస్తే..వాళ్లు మనకు దుష్మన్లుగా మారారు. చేసిన సాయానికి కృతజ్ఞత చూపకపోయినా పర్వాలేదు. ద్రోహం చేస్తే..! ఇప్పుడదే పని తుర్కియే చేసింది. ఇక చైనా కూడా తన అవసరాలు, ప్రయోజనాల కోసం పాక్‌పై ప్రేమ ఒలకబోస్తోంది. భారత్‌పై విషం కక్కుతోంది. తుర్కియే, చైనాలకు మనం చేతనైనంత ఉపకారం చేశామే కానీ, ఎలాంటి అపకారం చెయ్యలేదు. అయినా ఆ రెండు దేశాలు పాక్‌కి కొమ్ము కాశాయి. 2023లో తుర్కియేలో భారీ భూకంపం సంభవించినపుడు సాయం ప్రకటించిన తొలి దేశం భారత్. 'ఆపరేషన్ దోస్త్' పేరిట తుర్కియేకు భారీగా మానవతా సాయాన్ని అందించింది. బాధితులకు ఆహారం, మందులు సరఫరా చేయడానికి ప్రత్యేకంగా కిసాన్ డ్రోన్లను మోదీ ప్రభుత్వం పంపింది. అప్పుడు మనం మానవత్వాన్ని చూపితే దాన్ని మరిచి ఇప్పుడు భారత్‌పై దాడి చెయ్యడానికి పాకిస్తాన్‌కు సోంగర్ డ్రోన్లను పంపింది తుర్కియే. మనం సాయం చేస్తే, మనకు గాయం చేయడానికి చూసింది ఈ విష సర్పం.తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌కు భారత్ అంటే నిలువెల్లా ద్వేషం. దాన్ని పలుమార్లు ఆయన బహిరంగంగానే వ్యక్తపరిచారు. పహల్గామ్ ఉగ్రదాడిని మాటమాత్రంగా కూడా ఖండించలేదు ఎర్డోగాన్. ఇక ఇస్లామిక్ దేశాలకు సౌదీ అరేబియా నేతృత్వం వహిస్తోంది. అయితే ఇస్లామిక్ దేశాలకు నేతృత్వం వహించాలని తుర్కియే ఎప్పటినుంచో కలలు కంటోంది. దీనికి సౌదీ అరేబియా అడ్డు రావడం, ఆ దేశంతో మనకు మంచి సంబంధాలు ఉండడంతో భారత్ మీద కూడా ద్వేషం పెంచుకుంది తుర్కియే.ఇక భారతదేశంతో చైనాకు బలమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. గత ఏడాది చైనా నుంచి మనం 107 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు దిగుమతి చేసుకున్నాం. ఆ దేశానికి మనం కేవలం 17 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు మాత్రమే ఎగుమతి చేశాం. భారత్ నుంచి ఇంత భారీగా వాణిజ్య లబ్ధి పొందుతున్నప్పటికీ, చైనాకు కూడా మనం అంటే నిలువెల్లా ద్వేషమే. అందుకే అవసరమైనప్పుడల్లా పాక్‌కు సాయం చేస్తూ, మనకు గాయం చేయాలని చూస్తుంటుంది.ఇక పాక్‌లో భారీ ఖర్చుతో గ్వదర్ పోర్టును నిర్మించింది డ్రాగన్. చైనా, పాక్ ఎకనామిక్ కారిడార్‌లో ఇది కీలకం. వన్ బెల్ట్, వన్ రోడ్ మెగా ప్రాజెక్టులో భాగం. దీంతో గ్వదర్ పోర్టు కోసం పాక్‌కి చైనా మద్దతు ఇస్తోంది. మరోవైపు శాస్త్ర సాంకేతిక రంగాల్లో చైనాకు దీటుగా మనం ఎదుగుతున్నాం. ఇక సరిహద్దుల్లో మన సైన్యం%ూ%చైనా ఆర్మీకి గతంలో గట్టిగా బుద్ధి చెప్పింది. దీంతో భవిష్యత్తులో భారత్ తమను మించిపోతుందేమోనని చైనా కలవరపడుతోంది. దీంతో పాకిస్తాన్ ద్వారా అడ్డంకులు, ఆటంకాలు కల్పించి, భారత్ ఎదగకుండా చూడాలనేది చైనా ప్లాన్. ఇలా చైనా, టర్కీలు, తమ స్వార్థ ప్రయోజనాల కోసం భారత్‌ను వ్యతిరేకిస్తూ, పాక్‌తో చేతులు కలుపుతున్నాయి.

# వేసవిలో దుక్కులు దున్నడం అవసరమా? దీనివల్ల పంట పొలాలకు కలిగే లాభమేంటి?

**వరుసగా వానకాలం, యాసంగి రెండు పంటలు సాగుచేసిన తర్వాత భూమిలో సారం తగ్గుతుంది. ఆ తర్వాత మరో పంట సాగుచేస్తే దిగుబడి తక్కువగా వస్తుంది. దీని నివారణకు రైతులు వానకాలం పంట వేసే ముందు వేసవిలో దుక్కులు దున్నుకుంటే బహుళ ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచిస్తున్నారు. : వరుసగా వానకాలం, యాసంగి రెండు పంటలు సాగుచేసిన తర్వాత భూమిలో సారం తగ్గుతుంది. ఆ తర్వాత మరో పంట సాగుచేస్తే దిగుబడి తక్కువగా వస్తుంది. దీని నివారణకు రైతులు వానకాలం పంట వేసే ముందు వేసవిలో దుక్కులు దున్నుకుంటే బహుళ ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం చాలామంది రైతులు ట్రాక్టర్లు, ఎడ్లతో తమ పొలాలను దుక్కులు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రస్తుత ఎండల తీవ్రతకు భూమి బాగా కాగుతున్నది. దీంతో లోపలి క్రిములు నశించిపోతాయి. పంటలు వేసినప్పుడు క్రిమి కీటకాలు బెడద ఉండదు. మందుల పిచికారీ చేయాల్సి ఉంటుంది. వేసవిలో భూమిని దుక్కి దున్నకుండా వదిలిస్తే కలుపు మొక్కలు బాగా పెరుగుతాయి.**





అవి భూమిలో నీటిని, పోషక పదార్థాలు గ్రహిస్తాయి. దీంతో భూమి లోపలి పొరల నుంచి నీరు ఆవిరై పోతుంది. తద్వారా భూసారం తగ్గుతుంది. దీంతో ఆ తర్వాత పంటలకు అవసరమైన పోషకాలు లభించక ఆశించిన దిగుబడులు రావు. ముఖ్యంగా మార్చి, ఏప్రిల్, మేలో కురిసే అకాల వర్షాలను ఉపయోగించుకొని భూమిని 25–30 సెంటీమీటర్ల లోతులో దుక్కిని చేసుకుంటే మంచి ఫలితాలను పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచిస్తున్నారు.

**దున్నకపోతే నష్టాలే..**

యాసంగి పంటల కోతల తర్వాత చాలామంది రైతులు భూమిని అలాగే వదిలేస్తారు. దీంతో ఖాళీ భూముల్లో కలుపు మొక్కలు, ఇతర గడ్డిజాతి మొక్కలు పెరుగుతాయి. ఇవి భూమిలోని నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూమికి సత్తువ లేకుండా చేసి, భూసారాన్ని తగ్గిస్తాయి. భూమిలోపలి పొరల్లోని నీరు ఆవిరైపోతుంది.

వేసవి దుక్కులు లేకుంటే తొలకరి వాననీరు భూమిలోకి ఇంకకుండా పోతుంది. వర్షాలతో భూమి కోతకు గురవుతుంది. ఖాళీ భూముల్లో చీడపురుగులు భారీగా వృద్ధి చెందుతాయి. ఫలితంగా రాబోయే పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

**అనేక లాభాలు**

వేసవిలోనే భూమిని లోతుగా దున్నడంతో వర్షాకాలంలో తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా చేస్తుంది. భూమిని లోతుగా దున్నడంతో భూమిపై పొరలు కిందికి, కిందికి ఉన్న పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా మారుతుంది. భూమిలో తేమశాతం పెరిగి, భూసారం వృద్ధి చెందుతుంది.

పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణ చేసుకోవచ్చు. దుక్కులు దున్నేముందు పొలంలో గొర్రెలు, మేకలు, పశువుల మందలు తోలడం చేయించాలి.

పొలంలో వాటి విసర్జన పదార్థాలు భూమిలో ఇంకి భూసార వృద్ధికి దోహదపడతాయి. వేసవి దుక్కులు దున్నే ముందు పశువుల పెంటపోగు, కంపోస్టు ఎరువులు, చెరువులోని పూడిక మట్టిని వేయడంతో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది.

పంటలు చేతికి వచ్చే ముందు ఎండు ఆకులు, చెత్త చెదారాన్ని కాల్చివేయకుండా వాటిని పొలంలోనే ఉంచి లోతుగా దుక్కులు చేయడంతో నేల పొరల్లో కలిసిపోయి ఎరువుగా మారుతుంది. తద్వారా భూసారం పెరిగి పంట కు కావాల్సిన పోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి.

వేసవిలో లోతుగా దున్నడంతో భూమిలో ఉన్న చీడపురుగుల గుడ్లు, లార్వాలను పక్షులు, కొంగలు, కాకులు తిని నాశనం చేస్తుంటాయి. భూమిలో ఉండే శిలీంధ్ర బీజాలు మట్టిపైకి రావడంతో అధిక ఉష్ణోగ్రతతో వ్యాధి కలుగజేసే శక్తిని కోల్పోయి పంటలకు తెగుళ్ల సోకకుండా దోహదపడుతుంది. పంట లు లేని సమయంలో కలుపు మొక్కలు పెరిగి నేలలోని నీరు, పోషక పదార్థాలను గ్రహిస్తాయి.

కలుపు మొక్కలు పంటల దిగుబడిని తగ్గిస్తుంటాయి. లోతుగా దున్నడంతో కలుపు మొక్కలు నేలపైకి వచ్చి అధిక ఉష్ణోగ్రతలతో నశిస్తాయి. ఫలితంగా తదుపరి పంటల సాగులో కలుపు మొక్కల తాకిడి బెడద తక్కువగా ఉంటుంది.

**వేసవి దుక్కులతో రైతులకు మేలు**

వానకాలం, యాసంగి సీజన్‌లలో పంటలు కోసిన తర్వాత తప్పనిసరిగా పొలాన్ని దున్నాలి. వేసవిలో పొలాన్ని దున్నడంతో పంటల దిగుబడికి ఎంతో ఉపయోగపడుతుంది. పంటలకు నాశనం చేసే పురుగులు నాశనమవుతాయి. దుక్కులు చేసే ముందు పశువుల పెంటపోగు, సేంద్రియ ఎరువులను వేస్తే పొలానికి మరింత బలం వస్తుంది. ఫలితంగా పంటల అధిక దిగుబడికి దోహదపడుతుంది. రైతులు తప్పనిసరిగా వేసవి దుక్కులు చేపట్టాలి.

# అప్పుడు అడ్డకూలీలుగా వెళ్లారు.. ఇప్పుడు ఆకుకూరలు సాగు చేస్తూ లాభాలు పొందుతున్నారు



**పల్లెల్లో బతుకు బరువు. ఉపాధి కరువు. మనసు చంపుకొని, బంధాలను తెంచుకొని నగరాలబాట పడతారు. అక్కడ, చేతినిండా పనున్నా గుండెనిండా వెలితే. సాయంత్రానికి కూలీ డబ్బులొస్తాయి. అయినా, ఎక్కడో అసంతృప్తి. రేపటి గురించి ఆలోచించాల్సిన భయం లేకుండా.. ఉన్న ఊళ్లోనే ఏదైనా పని దొరికితే.. బతుకు పండుగే కదా! అనిపిస్తుంది.**

**పల్లెల్లో బతుకు బరువు. ఉపాధి కరువు. మనసు చంపుకొని, బంధాలను తెంచుకొని నగరాలబాట పడతారు. అక్కడ, చేతినిండా పనున్నా గుండెనిండా వెలితే. సాయంత్రానికి కూలీ డబ్బులొస్తాయి. అయినా, ఎక్కడో అసంతృప్తి. రేపటి గురించి ఆలోచించాల్సిన భయం లేకుండా.. ఉన్న ఊళ్లోనే ఏదైనా పని దొరికితే.. బతుకు పండుగే కదా! అనిపిస్తుంది.**

**అనిపించడం ఏమిటి.. నిజం చేశారు రాఘవాపురం గ్రామస్థులు.ఆ ఊళ్లో విటమిన్లు తారసపడతాయి. ప్రొటీన్లు పలకరిస్తాయి.**

మెగ్నీషియం ముచ్చట్లు పెడుతుంది. అంటే, వీటన్నిటికీ మూలమైన ఆకుకూరలు పుష్కలంగా పండుతాయి. తోటకూర, పుంటికూర, పాలకూర, బచ్చలికూర, మెంతికూర, చుక్కకూర, పుదీన, కొత్తిమీర, గంగ వాయిలికూర.. ఇలా ప్రతి పెరట్లో పచ్చదనమే. ప్రతి జేబులో పచ్చ'ధనమే'! ఈ ఆకుకూరల విప్లవం వెనుక ఓ కథ ఉంది. ఒకప్పుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతానగర్ మండలంలోని రాఘవాపురం కూడా అన్ని పల్లెల లాంటిదే. కష్టాలూ కరువులూ ఉక్కిరిబిక్కిరి చేసేవి. వలసలకు వెళ్లాల్సి వచ్చిన ప్రతిసారీ కడుపులు సలసలా మండేవి. కానీ, పొలిమేర దాటాల్సిన అనివార్య పరిస్థితులు. ఇలాంటి స్థితిలో రాఘవాపురం ప్రజలు ఎక్కడికో వెళ్లి అడ్డాకూలీగా మారడం కంటే.. ఉన్న ఊళ్లోనే కూలిపనులు చేసుకుంటే చాలనీ, అదే పదివేలనీ అనుకున్నారు. ఆకుకూరల సాగులో తమ సమస్యకు పరిష్కారం వెతుక్కున్నారు. ఐదొందల గడపలున్న గ్రామంలో దాదాపు రెండొందల కుటుంబాలు పెరటి కూరల పెంపకాన్నే ఎంచుకున్నాయి. పోటీపడి పండిస్తూ.. మంచి దిగుబడులు సాధిస్తున్నారు. ఆకుకూరల పెంపకంలో మేటిగా నిలుస్తున్నారు. మిగిలినవాళ్లు కూడా ఆ పెరళ్లలోనే కూలిపనులు చేసుకుంటారు. జిల్లాలోనే అత్యధిక విస్తీర్ణంలో ఆకుకూరలు పండిస్తున్న గ్రామం ఇదే. ప్రతి పెరటికి ఓ సాగునీటి మోటారు ఉండి తీరుతుంది.

**అందమైన లోగిళ్లు**


తాతల కాలంనాటి జీవనాధారాన్ని రాఘవాపురం ప్రజలు ఇప్పటికీ వదిలిపెట్టలేదు. పెద్దల బాటలో ఆకుకూరల సాగునే అక్కున చేర్చుకున్నారు. ప్రతి ఇల్లూ ఓ పచ్చని లోగిలే. కట్టలు కడుతూనో, కలుపులు తీస్తూనో.. ఇంటిల్లిపాదీ దర్శనమిస్తారు. విక్రయాల బాధ్యత మాత్రం పురుషులదే. ఆలస్యమైతే పచ్చికూర వాడిపోతుంది. కాబట్టే, తెల్లవారుజామున నాలుగు గంటలకే ద్విచక్ర వాహనం మీద సరుకు వేసుకుని చుట్టుపక్కలున్న కొత్తగూడెం, చంద్రుగొండ, జూలూరుపాడు, ఇల్లందు, సత్తుపల్లి, అన్నపురెడ్డిపల్లి, రేగళ్ల, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, రుద్రంపూర్, పాల్వంచ, పెద్దమ్మగుడి, జగన్నాథపురం.. తదితర గ్రామాలకు వెళ్తారు. రోజూ వెయ్యి రూపాయల వ్యాపారమైనా జరగాల్సిందే. పెద్ద రైతుల రాబడి ఇంకొంత ఎక్కువే.

**పచ్చని బ్రాండ్**

'ఈ వ్యాపారం తాతల నాటిది. ప్రతి ఇంట్లో ఆకుకూరల సాగు జరుగుతుంది. మైళ్లకు మైళ్లు ప్రయాణించి పొలాలకు వెళ్లాల్సిన పన్లేదు. నడినెత్తిన ఎండ సమస్య లేదు. అతివృష్టి, అనావృష్టి ఇబ్బందుల్లేవు. దళారీ వ్యవస్థ లేదు. గిట్టుబాటు ధర లభిస్తుందో లేదో అన్న భయమూ అవసరం లేదు. నీడపట్టు సేద్యం. కూలితో పోలిస్తే ఎక్కువ ఆదాయమే వస్తుంది. దీనివల్ల వలసల బాధ తప్పింది. ఇంకెవరికిందో పనిచేయాల్సిన తలనొప్పి కూడా లేదు' అంటారు ఇమ్మడి రామారావు అనే రైతు. రాఘవాపురానికి ఆకుకూరలు ఓ బ్రాండ్ వ్యాల్యూ తీసుకొచ్చాయి. కస్టమర్లలో విశ్వసనీయత కూడా పెరిగింది. దీంతో రోజూ రాఘవాపురం రైతుల దగ్గరే కొనడానికి ఇష్టపడతారు. ఇంట్లో పనిచేసేవాళ్లు పెరిగేకొద్దీ లాభాలు పెరుగుతాయి. దీంతో ఆ ఊళ్లో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కూడా బలంగా ఉంది. ప్రతీ ఇంట్లో భార్యాభర్తలు, కొడుకులు కోడళ్లు కలిసి ఉంటారు, కలిసి తింటారు, కలిసే పనిచేస్తారు. దీంతో బంధాలూ బలంగా ఉంటున్నాయి. పొద్దున్నే మనం కొత్తగూడెం కూరగాయల మార్కెట్‌కు వెళ్తే.. రాఘవాపురం రైతులే ఎక్కువగా ఉంటారు. ఊరిపేరు అడిగితే మీసం మెలేస్తూ చెబుతారు. పుట్టినగడ్డ మీద ప్రేమ అది. ఆకుకూరల సాగులో తమకు సాటిలేదన్న ఆత్మవిశ్వాసం అది.

ఏడాదికి ఒక పంట, రెండు పంటలు అనే పరిమితి కూడా లేదు. తీసేకొద్దీ పంటే. వేసేకొద్దీ డబ్బే. పెద్దగా పెట్టుబడీ అవసరం లేదు. దీంతో సంసారం హాయిగా సాగిపోతుంది. ఆకుకూరల సేద్యానికి ఇంకో వెసులుబాటు ఉంది. చీడపీడల ఇబ్బంది తక్కువ. నిత్యావసరం కాబట్టి, జనం కొనితీరతారు.

# బుగ్గ సేంద్రియ పాలు.!



చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు.సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు.సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో–4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో–4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/–ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/–ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు.

ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డైరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి.

వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశువులకు సరి కొత్తగా పశు వుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్దతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు.

ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /– లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/– లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది. ఇతనిని ఆదర్శముగా మరి కొందరు అదే ల్కెన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్శంగా నిలిచాడు.

# అబద్ధం




బహుశా ఇప్పుడు అబద్ధం అర్థం మార్చేసుకుంది
ఎవరూ తమ పిల్లలకు హరిశ్చంద్ర పేరు పెట్టడంలేదు
ఒకప్పుడు కనీసం కనబడేదైనా నిజమనిపించేది
మాటలు, చేతలు, దృశ్యాలు
అన్నింటినీ అబద్ధం కమ్మేసింది
వాడో వాగ్దానాన్ని గాల్లో విసురుతాడు
అది గాల్లో ఉండగానే వెనక్కి లాక్కొని వాడే మింగుతాడు
వీడో నిర్మాణాన్నీ కళ్ళముందు రూపుగడతాడు
కలలే కదా!
ధ్వంసమవ్వడానికి సమయమవసరం లేదు
మనుషుల మధ్య
బంధాలవ్వాల్సిన మాటలు
బాధ్యతలవ్వాల్సిన మాటలు
నమ్మకాలవ్వాల్సిన మాటలు
పలచబడి తేలిపోతున్నాయి
మాట బయటకు రాకుండానే
అక్షరాలు కత్తెర్లకు బలవుతున్నాయి
పదాలు అర్థాలను వలిచేసుకొని
విపరీతార్థాల నగత్వంతో ఊరేగుతున్నాయి
మాటకు పూసిన పైపూత
క్షణాల్లో కరిగిపోయినా
నిజం చెప్పులేసుకోవడం
ఓ జీవితకాలం ఆలస్యమవుతోంది
ముక్కలు ముక్కలుగా అతుకులేసుకున్న దృశ్యాలు
నిజాలమీద నిప్పులు పోసి
చలికాసుకుంటున్నాయి
మేకప్పుల కప్పులతో మూసుకుపోయిన శరీరాలు
ఎవరికీ తమ లోపలి దేహాల్ని చూపడంలేదు
నిజం నీడల్లో సేదదీరాల్సిన నువ్వు
అబద్ధపు గాడ్పులే వాసంత సమీరాలనుకోవడమే
అతి పెద్ద విషాదం
ఎవరినైనా నమ్మించడం పెద్ద విషయమేమీ కాదు
కొనసాగించడమే అత్యంత క్లిష్టతరం
ఒక్కసారి నమ్మకం కోల్పోయాక
కట్టుకున్న అబద్ధపు మేడలన్నీ కుప్పకులాల్సిందే !

# గాలి వాన



ఎన్నో కన్నీళ్లు, ఎంతో శ్రమ
ఎరువుగా వేసి పెంచుకున్న కుసుమం
ఒక్క లీకు పురుగుతో
పూయకుండానే నేల రాలింది
పరిమళం మట్టిపొరల్లో బొందపెట్టబడింది
చుట్టూ చెదపురుగులే చేరిపోయి
వ్యవస్థ కాండాన్ని కసిదీరా పీల్చేస్తుంటే
కలలు గిడసబారక ఏం జేస్తాయి?
ప్రతిదీ డబ్బుతోనే కొనగలమనే
అహంకారం వాడిదైతే
ప్రతిదీ అమ్మకానికే పెట్టగలం
అన్న అమాయకత్వం
ఆత్మాభిమానంలేని గొర్రెలదైతే
గెలుపులన్నీ ప్రాణపసలేని
తోలు తిత్తులుగాను
పరీక్షలన్నీ జీవితాల్ని తలకిందులు చేసే
చిత్తు కాగితాల్లానూ మిగిలిపోతాయి
మనుషులెప్పుడో మాయమైపోయి
నోట్ల కట్టల కిందపడి
మరణిస్తున్న నీతి సూత్రాలు
దారప్పోగుల్లా తెగిపోతున్న భవిష్యత్తు కలలు
కొనీ కొనీ వాడు కొండంత
పెరిగిపోతూనే వుంటాడు
అమ్ముకునీ అమ్ముకునీ
నీ ఒంట్లో అవయవాలు కూడా
మిగలని బేరానికి బలై
నువ్వే భూస్థాపితమైపోతావు
ప్రతిదీ అమ్మకపు సరుకైనచోట
జీవితాశల పున్నాగ పూలూ
లీకుల ఈదురుగాలికి
నేలరాలిపోతుంటాయి
ప్రతిదీ కొనగలమనే
ధీమా పరుచుకున్నచోట
మన వ్యక్తిత్వాలతో పాటు
మన ఒంట్లోని అవయవాలు కూడా
అంగడి సరుకులై
మన బతుకులే నిత్యం
ఓడిపోతూ వుంటాయి
అయినా, ఆఖరి ఆశల పూలనూ
నిలువరించగలిగే
ఇంకా కొన్ని పిడికిళ్లు
గాలిలోకి లేచే వున్నాయి
వందగొర్రెలను తిన్న రాబందు కూడా
క్షణాల్లో రాలిపోయే గాలివానొకటి
రూపుకడుతూనే వుంది

# ప్రపంచ రంగస్థలం









%నాటకం సార్వజనీనం, సర్వకాలీనం. ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళల్లో నాటక కళ ఒకటి. ఒక దేశం ప్రేరణా, ప్రమేయం లేకుండా ఈ నాటక కళ వివిధ దేశాల్లో విడివిడిగా ఎదిగింది. దాదాపుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, మనదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ నాటకం రూపం మారుతుందేగానీ అంతర్లీనంగా దాని మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుంది. అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగా విలసిల్లుతుంది. ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణా రూపం మార్చుకుంటా విశ్వజనీనమైంది. దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టింది. ఈ వేడుకలలో భాగంగా అన్ని దేశాల్లో జరుగుతున్న నాటకాలు, ప్రదర్శనలు ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలనలు జరుపుకుంటారు. సీనియర్ రచయితలు నటులకు, నటీమణులకు సత్కారాలు చేస్తారు.

క్రీ.పూ. ఆరో శతాబ్దానికి ముందే ఈజిప్టులో ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవని తెలుస్తుంది. క్రీ.పూ.900–800లో రాసిన గ్రీకు నాటకాలలో హౌమర్ రాసిన ఇలియడ్, ఒడెస్సీ గ్రీకుల మహా గ్రంథాలు, కావ్యాలు ఆధారంగా తీసుకున్నవే అంటారు. గ్రీకు నాటకం పుట్టిందీ, వికసించిందీ ఏథెన్స్‌లోనే. ఇక ఈజిప్టులోని ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవి. వాటిని అబిడోఇస్ పేషన్ ప్లేస్ అని అన్నారు. ఈజిప్ట ప్రజల ఆరాధ్యుడిగా, జనన మరణాలకు అధిపతిగా ఒరిసిస్‌ను భావించేవారు. పేషన్ నాటకాలు ఈ ఒరిసిస్ గౌరవార్థం జరిగే ఉత్సవాలలో ప్రదర్శించేవారు.

**గ్రీకులే ఆద్యులు..**

క్రమంగా గ్రీకులు దేవుళ్ళకు, దేవతలకు మానవరూపం కల్పించుకొనేవారు. వారి చుట్టూ ఎన్నోకథలల్లి అనేకపేర్లతో వారు ఉత్సవాలను, క్రతువులను నిర్వహిస్తుండేవారు. ఆయా క్రతువుల్లో మేక చర్మాన్ని ధరించి, చిందులు వేస్తూ స్తుతి గీతాలను గానం చేస్తూ కథలను వినిపించే వారు. ప్రత్యేకత ఏమంటే..

**అవన్నీ విషాదాంత కథలే..**

నాటక విమర్శకుడు శ్రీనివాస చక్రవర్తి వీటిని భజన బృందాలు అనీ, వారిని కోరస్ అని పిలిచేవారని అన్నారు. ఈ బృందం గానం చేసే గీతాలను డిథిరాంట్స్ అనేవారు. ఈ బృంద నాయకుడు కొరిఫెకస్. ఇతడు మన నాటకాలలో సూత్రధారుడు వంటివాడు. క్రమేణా ఎస్కిలస్, సోఫోక్లిస్, యూరిపిడిస్ అనే ముగ్గురు గ్రీకు విషాదాంత నాటక రచయితలుగా పేరొందారు. ఎస్కిలస్ ఎనభై నాటకాలు రాసినా ప్రస్తుతం ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయట. సోఫోక్లిస్ వందకు పైగా నాటకాలు రాశాడన్నారు. కానీ ఈయనవి కూడా ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయి. నాటక పోటీల్లో సోఫోక్లిస్ ఎస్కిలస్‌ను ఓడించాడు. ఈ పోటీల్లో 18 సార్లు గెలుపొందాడు. సోఫోక్లిస్ వారసుడిగా యురిపిడస్‌ను చెప్తారు. అయినా ప్రవృత్తిరీత్యా సోఫోక్లిస్‌కి పూర్తిగా విరుద్ధ స్వభావం కలవాడు. యురిపిడస్ 92 నాటకాలు రచించగా నాటకపోటీల్లో ఐదుసార్లు బహుమతులు గెలుచుకున్నాడు. ఈ రకంగా గ్రీకులో పుట్టిన నాటకం అన్ని దేశాలలోనూ వ్యాపించి, శాఖోపశాఖలుగా విస్తరిల్లి మానవ జీవితాలలో ఒక భాగంగా రూపు దిద్దుకుంది.

**రోమన్‌లో వినోద క్రీడగా..**

రోమ్ గ్రీసు దేశాన్ని జయించి, పరిపాలన హస్తగతం చేసుకోవటంతో గ్రీకు సంస్కృతి తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గ్రీకు నాటకాల రచనా శైలిని అనుకరిస్తూ రోమన్ పురాణాలు, చారిత్రక ఘట్టాలను ఇతివృత్తంగా స్వీకరించి, నాటక రచనలు చేశారు. రోమన్ రిపబ్లిక్ అవతరించిన తర్వాత ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినోద క్రీడలలో నాటక ప్రదర్శన కూడా ఒకటి. అప్పట్లో రోమన్‌ల భాష లాటిన్. ఆయా నాటకాలు లాటిన్ భాషలోనే రాసేవారు. రోమన్ నాటక రచయితల్లో లివియస్ ఆంద్రోనికస్ పితామహుని లాంటివాడు. ఈయన అనేక గ్రీకు నాటకాలను లాటిన్‌లోకి అనువదించాడు. తరువాత మార్కస్ పాక్యులియస్, సేవియస్, ప్లాటస్, చెప్పుకోదగిన వారు. ప్లాటస్ సుమారు 130 నాటకాలు రాసినట్లు తెలుస్తోంది. వీరిలో (రోమన్ నాటక రచయితల్లో) సెనెకాను చివరి వాడిగా చెప్పుకోవచ్చు. ఈయన నీరో చక్రవర్తికి గురువు. నీరో ఆజ్ఞ శిరసావహించి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతటితో రోమన్‌నాటక రంగం అంతరించింది.

**ఫ్రెంచిలో.. విషాద నాటకాలు..**

లాటిన్ భాష నుంచి ఫ్రెంచ్ భాష ఆవిర్భవించింది. ఫ్రాన్స్ దేశంలోనూ నాటక కళ బాగా అభివృద్ధి చెందింది. ఫ్రెంచ్ నాటక రచయితల్లో పియరీ కార్నియవ్, జీన్‌రేసిన్, మొలియర్, వాల్టేర్, రూసో, ఎమిలీజోలా, మేటర్‌విరు, శామ్యూల్ బెకెట్, యూజినీ ఇయనెస్కో, జీన్‌పాల్ సాత్రే, ఆల్బర్ట్‌కామూ వంటి ప్రఖ్యాత రచయితలు ఫ్రెంచ్ నాటకరంగాన్ని సుసంపన్నం చేశారు. జీన్‌రేసిన్ ఫ్రెంచి నాటకాలు గ్రీకు, రోమన్ విషాద నాటకాలకు ధీటైనవని నిరూపించి, అనంతర రచయితలకు మార్గదర్శకుడ య్యారు. ఈయన రాసిన విషాదాంత నాటకాల్లో ఆంద్రోమాన్, బెరినైస్, ఫెద్రా ప్రసిద్ధమైన నాటకాలు. ఈయన రాసిన ఫెద్రా అనే నాటకం మన చిత్రాంగి, సారంగధరుల నాటకాన్ని పోలిన టువంటిది. గ్రీకు నాటకం హిప్పోలిటస్ అనే నాటకం ఈ నాటకానికి ఆధారం. మన ఆంధ్రనాటక పితామహుడు ధర్మవరం రామకృష్ణామాచార్యులు రాసిన విషాద సారంగధరం ఈసమయంలో గుర్తుకురాక తప్పదు. సవితి కొడుకును ప్రేమించిన ఫెద్రా అనే యువతి కథ ఇది. మొలియర్ ప్రపంచ ప్రసిద్ధ హాస్య నాటకకర్తగా పేరు గడించాడు. ఎమిలీజోలా 'నేచురలిజం'ను అనుసరించి, నాటకాలు రాశారు. తరువాత కాలక్రమంలో జర్మన్, అమెరికా, బ్రిటన్, చైనా, జపాన్, రష్యా దేశాలతో పాటు పోలెండ్, ఐర్లాండ్, దేశాల్లో నాటక రంగం పురోభివృద్ధి చెందింది.

**జర్మనీలో జాతీయ నాటకశాల..**

జర్మనీలో 17వ శతాబ్ది ఉత్తరార్థం వరకు సాంస్కృతిక కార్యకలాపాలకు వేదిక ఏర్పడలేదు. అయినా గ్రీకు, రోమన్ సాంప్రదాయాల పద్ధతిలో నాటకాలు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జర్మనీ దేశపు ప్రసిద్ధ నాటక రచయితల్లో గొట్టోల్డ్ ఎఫ్రయిమ్ లెస్సింగ్ ప్రథముడిగా చెప్పుకోవచ్చు. ఈయన తర్వాత క్రిస్టోఫ్ మార్టిన్ వీలాండ్ చక్కటి భాషలో షేక్స్‌పియర్ రాసిన 22 నాటకాలను జర్మనీలోకి అనువదించాడు. జర్మనీలో 1755లో గోతాలో మొదటి జాతీయ నాటకశాల నిర్మించబడింది. తరువాత అన్ని ముఖ్య పట్టణాల్లో నాటకశాలలు వెలిశాయి. జర్మనీలో గెటే షిల్లర్, ఇఫ్‌లాండ్ మొదలైనవారు జర్మనీ నాటక రంగానికి ఇతోధిక సేవ చేశారు. గెటే నాటకాల్లో ప్రసిద్ధమైనది 'డాక్టర్ ఫాస్ట్'. సృష్టి రహస్యాన్ని ఛేదించడానికి తన ఆత్మను సాటన్‌కు అప్పగించడమే ఈ నాటకంలోని ప్రధానాంశం. నవ సమాజాన్ని దృష్టిలో వుంచుకొని 1907లో స్థాపించిన మ్యూనిచ్ ఆర్ట్ థియేటర్‌లో రంగస్థల నిర్మాణాల్లో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. రీన్‌హార్ట్ జర్మనీలో మరొక ప్రసిద్ధ నటుడు. నాటక ప్రదర్శనలో అన్ని శాఖల మీద పట్టు వుండాలన్నది రీన్‌హార్ట్ విశ్వాసం.

**అమెరికాలో.. ఆర్థర్ మిల్లర్‌తోనే ప్రఖ్యాతి..**

అమెరికాకు స్వాతంత్ర్యం లభించిన తరువాతనే నాటక రంగంలో ఆశారేఖలు ప్రసరించాయి. అమెరికా నాటక రంగానికి ప్రఖ్యాతి తెచ్చిన వారిలో ఆర్థర్‌మిల్లర్, సమకాలిక సమస్యలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన రచయిత. 'ది డెత్ ఆఫ్ ఎ సేల్స్‌మెన్' ఈయనకు సుస్థిర స్థానం సంపాదించి పెట్టింది. కొత్త ఒరవడిని సృష్టించినవారిలో ఎల్మర్‌రైస్, నీల్‌సైమన్ ప్రముఖులు. రైస్ రాసిన 'ఆన్‌ట్రయిల్', సైమన్ మధ్యతరగతి మనస్తత్వాన్ని చిత్రీకరించిన 'ఆడ్‌కపుల్, చాప్టర్‌టు' ఆయనకు పేరు తెచ్చాయి.

**బ్రిటన్‌లో.. షేక్స్‌పియర్ నాటకాలు**

బ్రిటన్‌లో నాటక రంగానికి సేవ చేసినవారిలో ప్రథముడు షేక్స్‌పియర్. ఆయన సృష్టించిన పాత్రలు నేటికీ జనసామాన్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. ఆయన సమకాలీకులు బెన్ జాన్సన్, ఫ్లెచర్. వీరు కూడా నాటక రంగానికి ఎనలేని సేవ చేశారు. బెన్‌జాన్సన్ రాసిన 'వాల్‌పోన్, ది ఆల్ కెమిస్ట్' మొదలైన నాటకాల్లో సుప్రసిద్ధులు. ఈయనను ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించి, ఉపకారవేతనం ఇచ్చింది. సోమర్ సెట్ మామ్ కూడా 19వ శతాబ్దం చివరలో నాటక రచనకు పూనుకున్నాడు. 'లేడీ ఫ్రెడరిక్, మిసెస్‌డాట్' వంటి ఆహ్లాదకర నాటకాలు రచించాడు. 1908లో మామ్ రాసిన నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు. 'ది ఎక్స్‌ప్లోరర్, ది సర్కిల్, ది కాన్‌స్టాంట్ వైఫ్' మొదలైన మామ్ నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు.ఆంగ్ల నాటక రంగంలో ప్రయోగాత్మక నాటకాలు రాసిన వారిలో హెరాల్డ్‌ప్రింటర్ ప్రముఖులు. ఈయన సుమారు 15 నాటకాలు రచించారు. ప్రింటర్ నాటకాలు అబ్బర్డ్ శైలికి చెందినవి. 'ది హౌమ్ కమింగ్, సైలెన్స్, బిట్రేయిల్' మొదలైనవి ముఖ్యమైనవి. ప్రింటర్‌కు 2005లో నోబెల్ బహుమతి లభించింది.

**చైనీస్ లిటిల్ థియేటర్ ఉద్యమం..**

చైనాలో 1280 నుంచి నాటక రంగం అభివృద్ధి చెందింది. ఈనాటికీ చైనాలో 14వ శతాబ్దపు సాంప్రదాయ పద్ధతుల్లోనే నాటకాల్ని ప్రదర్శిస్తున్నారు. అలానే నడుస్తున్నాయి కూడా. 19వ శతాబ్దం రెండో భాగంలో 'పెకింగ్ ఒపెరా' అనే నూతన సంగీత బాణీలో నాటక ప్రదర్శనలు ఆరంభమయ్యాయి. అది ఇప్పటికీ ప్రజాదరణ పొందుతోంది. లిటిల్ థియేటర్ ఉద్యమం 1981 తర్వాత చైనాలో ప్రారంభమైంది. ఇది మన వీధి నాటకాల వంటిది. చైనాలో జింగ్ జియాంగ్, శామ్యూల్ బెకెట్, బెర్టోల్ట్ బ్రెక్ట్ మొదలైనవారు ప్రముఖులు. జియాంగ్ రచనల్లో బెకెట్, బ్రెక్ట్ రచనా పోకడలు కనిపిస్తాయి. అధికార పార్టీ ఈయన రచనలను నిషేధించింది. జియాంగ్ రాసిన 'ది అదర్ ఫోర్' నాటకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2000లో నోబెల్ బహుమతికి ఎంపిక చేసినా ఆయన నిరాకరించారు.

**జపాన్‌లో మూడురకాల ప్రదర్శనలు..**

జపాన్‌లో జిగాకు, బుగాకు, సరుగాకు అనే మూడు రకాల కళా ప్రదర్శనలు చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. ఇప్పుడు బుగాకు పద్ధతి ప్రదర్శనా రూపమే 'ణో' (ఎన్.ఓ.హెచ్) నాటక ప్రక్రియకు ఆధారం. ఇప్పుడు 'ణో' నాటకాలే ప్రదర్శిస్తున్నారు. 20వ శతాబ్దంలో జపాన్ రంగస్థలంలోకి పాశ్చాత్య నాటకాలు ప్రవేశించాయి. జపాన్‌లోని ఫ్రీ థియేటర్ సొసైటీ షేక్స్‌పియర్, ఇబ్సన్, బెర్నార్డ్ షా మొదలైనవారి నాటకాలను అనువదించి ప్రదర్శిస్తోంది.

**అంతిమంగా స్పృశించేది నాటకమే..**

'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పృశించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ.. ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తరువాత మాత్రమే నాటకాన్ని రచించాలన్నాడు. అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని ఆయన భావన. ప్రపంచ సాహిత్యంలో "మాళవికాగ్నిమిత్రం", "అభిజ్ఞాన శాకుంతలం" వంటి నాటకాల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయిన కాళిదాసు అభిప్రాయం నూటికి నూరుపాళ్ళూ నిజమని ఆధునిక రచయితలు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారు. నాటకానికి అంత శక్తి ఉంది. కాబట్టే, "నాటకం రసాత్మకం కావ్యం" అన్నాడు.

నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను 'చిందు భాగవతము, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట' అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసుకొవచ్చు.

**తెలుగు రాష్ట్రాల్లో..**

ప్రముఖ హాస్య రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం 1889లో నాటక రచన ఆరంభం చేశారు. వీరి నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది. 1891లో "నాగానంద" ఆంధ్రీకరణతో తెలుగు నాటకరంగంలో అడుగుపెట్టిన వేదం వెంకటరాయశాస్త్రి రచించిన "ప్రతాపరుద్రీయం" బహుళ ఖ్యాతి పొందింది. కల్పనా శక్తి రచయితకు సాహిత్య రంగంలో ఎంతటి ఉన్నత స్థానాన్ని అందిస్తుందో ఈ నాటకమే ఉదాహరణ. ఈ నాటకంలో వీరి కల్పిత పాత్రైన యుగంధర మంత్రి చారిత్రక పురుషుడుగా ఆంధ్ర సారస్వతంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. అట్లే పేరిగాడు, విద్యానాథుడు, చెకుము కు శాస్త్రి, ఎల్లి మొదలగు పాత్రలు వీరి రచనా చమత్కారం వలన చిరస్మర ణీయమైన పాత్రలుగా రూపొందారు. సుమారు 138 సంవత్సరాల చరిత్ర కలిగిన సురభి కళాకారులు నేటికీ ఎక్కడ నాటకం ఉందంటే అక్కడికి పెట్టేబేడా సర్దుకుని పొట్ట చేతబట్టుకుని వెళ్లి నాటకం ఆడుతున్నారు. ఎక్కడో ఒక మూలనైనా రంగస్థల కళలను ఆదరించే మారాజులు లేకపోతారా అని వారి ధీమా.

**వ్యవహారిక భాషలో సంచలనం..**

1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892, ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది.

"ప్రతాపరుద్రీయం", "కన్యాశుల్కం" రెండు రాత్రుల రూపకాలు కాగా 1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీనివాసరావుగారు. వీరు అధికంగా చారిత్రక నాటకాలు రచించడంచేత "చారిత్రక నాటక పితామహుడు"గా పేరొందారు. అదేవిధంగా పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం "నర్మదా పురుకుత్సీయము" 1900లో ప్రకటితమైంది.

ముప్పైకి పైగా స్వతంత్ర నాటకాలు రచించిన వీరికి షేక్స్పియర్ ఆదర్శం. వీరి వచన రచన వ్యావహారికానికి దగ్గరగా ఉండే సరళ గ్రాంధికం. వీరి రచనలలో లోకోక్తులు, పలుకుబడులు అధికం. వీరి నాటకాలలో "రాధాకృష్ణ", "పాదుకాపట్టాభిషేకం", "కంఠాభరణము" ప్రసిద్ధమైనవి. "కంఠాభరణము" తెలుగులో పరిపూర్ణమైన స్వతంత్ర స్వతంత్ర ప్రహసనము. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలకూ వ్యాపించాయి.

**పెన్షన్ ఇచ్చి గౌరవించాలి..**

సినిమాకి ముందు నాటకాలకు విపరీతమైన ఆదరణ ఉండేది. విలియం షేక్స్పియర్ వంటి ఆంగ్ల కవులు విషాదానికి, హాస్యం జోడించి రచనలు చేశారు. ప్రస్తుతం నాటకాలు ఒకవైపు ప్రేక్షకుల ఆదరణ లేక, మరోవైపు ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేక ఉనికిని కోల్పోతున్నాయి. కళాకారులు కూడా ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు నాటకాలను ప్రోత్సహించాలి. కళాకారులకు తగిన గౌరవం ఇవ్వాలి. వారికి అధిక మొత్తంలో పెన్షన్ ఇవ్వాలి.